RNI NO:TELTEL/2022/81794

# వాస్తవ తెలంగాణ

VASTHAVA TELANGANA DAILY

నిజం మా నైజం

PUBLISHED FROM: TELANGANA & ANDHRAPRADESH

www.vasthavatelangana.com

ఎడిటర్ : చింతల రామకృష్ణ సంపుటి : 13 సంచిక : 218 శనివారం, డిసెంబర్ 20 2025, పేజీలు - 8 వెల : 3/-




## నియామకాల్లో ఎదురవుతున్న సవాళ్లకు త్వరితగతిన

# పరిష్కారం అవసరం

హైదరాబాద్: పబ్లిక్ సర్వీస్ కమిషన్స్ ఛైర్ పర్సన్ల సదస్సులో పాల్గొనడం గౌరవంగా భావిస్తున్నానని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పేర్కొన్నారు. నియామకాల విషయంలో సర్వీస్ కమిషన్లు వేగంగా స్పందిస్తున్నాయన్నారు. 1950 తర్వాత యూపీఎస్సీ, పబ్లిక్ సర్వీస కమిషన్ల ఏర్పాటు మొదలైందని చెప్పారు. పబ్లిక్ సర్వీస్ కమిషన్ల విషయంలో అంబేద్కర్ కీలక పాత్ర పోషించారని వివరించారు. లక్ష్యాలు సాధించే దిశగా పబ్లిక్ సర్వీస్ కమిషన్లు ఉండాలని సూచించారు. నియామకాల్లో ఎదురవుతున్న సవాళ్లకు త్వరితగతిన పరిష్కారం అవసరమని రాష్ట్రపతి అభిప్రాయపడ్డా రు. హైదరాబాద్‌లోని రామోజీ ఫిల్మ్‌సిటీలో పబ్లిక్ సర్వీస్ కమిషన్స్ ఛైర్‌పర్సన్ల నేషనల్ కాన్ఫరెన్స్ జరుగుతోంది. ఈ సదస్సులో పాల్గొన్న రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈ సందర్భంగా మాట్లాడారు. భారత వృద్ధిలో పబ్లిక్ సర్వీస్ కమిషన్లు కీలక పాత్ర పోషిస్తున్నాయని, పారదర్శక ఉద్యోగ భర్తీ విధానాల ద్వారా పబ్లిక్ సర్వీస్ కమిషన్లు దేశంలోనే అత్యంత నమ్మకమైన సంస్థలుగా నిలుస్తున్నాయని కొనియాడారు. అభ్యర్థుల నిజాయతీ, సమగ్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. జెండర్ సెన్సిటివిటీకి పబ్లిక్ సర్వీస్ కమిషన్లు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. మూడో అతిపెద్ద ఆర్థిక శక్తిగా ఎదగాలని భారత్? కృషి చేస్తోందని, అలాగే వికసిత భారత్?-2047 సాధన కోసం కృషి చేస్తోందన్నారు. ప్రస్తుత సమయంలో భారత్‌కు అత్యుత్తమ పబ్లిక్ సర్వెంట్లు అవసరం ఉందని చెప్పారు. అలాంటి వారిని నియమించటంలో పబ్లిక్ సర్వీస్ కమిషన్లు ఈ సదస్సు ద్వారా మరింత మెరుగైన విధానాలను అందిపుచ్చుకుంటాయని భావిస్తున్నానని అన్నారు. యూపీఎస్సీ ఛైర్మన్ కీలక సూచనలు : రాజ్యాంగం, పరిపాలన విభాగంలో ఈ సదస్సు కీలక పాత్ర పోషిస్తుందని యూపీఎస్సీ ఛైర్మన్ డా.అజయ్ కుమార్ విశ్వాసం వ్యక్తం చేశారు. రాష్ట్రాల పబ్లిక్ సర్వీస్ కమిషన్లను మరింత బలోపేతం చేయటం ప్రధాన లక్ష్యంగా ఈ సదస్సు నిర్వహిస్తు న్నామని చెప్పారు. పబ్లిక్ సర్వీస్ కమిషన్లపై నమ్మకాన్ని పెంపొందించటం మనందరి బాధ్యత అని సూచించారు. యూపీఎస్సీ ద్వారా ఒక సెంటర్? ఆఫ్ ఎక్సలెన్స్‌ను ఏర్పాటు చేయాలనుకుంటున్నట్లు వెల్లడించారు. సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ద్వారా రాష్ట్రాల పబ్లిక్ సర్వీస్ కమిషన్ల సామర్థ్యం పెంపు, నమ్మకాన్ని పెంపొందించాలని సూచించారు. లీగల్‌గా సమస్యలు లేకుండా ఉద్యోగాలు భర్తీ చేపట్టేందుకు ఇది ఉపయోగపడుతుందని తెలిపారు. టీజీపీఎస్సీ పరీక్షలను సక్రమంగా నిర్వహించింది : 26వ నేషనల్ కాన్ఫన్స్‌ను తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా నిర్వహించటం గర్వంగా ఉందని తెలంగాణ గవర్నర్? జిష్ణుదేవ్ వర్మ తెలిపారు. గతేడాది అన్ని రకాల పరీక్షలను తెలంగాణ పబ్లిక్ సర్వీస కమిషన్ దిగ్విజయంగా నిర్వహించిందని కొనియాడారు. సేవా దృక్పథం కలవారిని ప్రతిభ ఆధారంగా, క్యాలెండర్ అనుగుణంగా నియామకాలు చేపట్టాలని సూచిం చారు. సమయానికి నోటిఫికేషన్లు ఇవ్వటం, పరీక్షల నిర్వహణ, ఫలితాలు ఇవ్వటం ద్వారా పీఎస్సీల పట్ల ఉన్న నమ్మకాన్ని కాపాడుకోవాలని పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమానికి రాష్ట్రపతి ద్రౌపది ముర్ముతో పాటు గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, మంత్రి సీతక్క, టీజీపీఎస్సీ ఛైర్మన్? బుర్రా వెంకటేశం, యూపీఎస్సీ ఛైర్మన్ అజయ్ కుమార్? హాజర య్యారు. ముందుగా రాష్ట్రపతి ముర్ముకు యూపీ ఎస్సీ ఛైర్మన్ సిల్వర్ ఫిలిగ్రీని అందజేశారు. ఈ సిల్వర్ ఫిలిగ్రీని హైదరాబాద్‌కు చెందిన కళాకా రులు రూపొం దించారు. అనంతరం పబ్లిక్ సర్వీస్ కమిషన్లు ఎదుర్కొంటున్న వివిధ రకాల సవాళ్లపై చర్చించారు. వివిధ రాష్ట్రాలు అవలంభిస్తున్న విధానాలు, పరస్పర సహకారంపై చర్చ సాగింది.




## 20ఏళ్ల పథకాన్ని ఒక్కరోజులోనే

# కూల్చిన మోదీ సర్కార్

న్యూ ఢిల్లీ : వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ ఆజీవికా మిషన్'(వీబీ-జీ రామ్ జీ) బిల్లుకు పార్లమెంటు ఆమోదం లభించడంపై కాంగ్రెస్ ఆగ్రహం వ్యక్తం చేసింది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీపై తీవ్ర వ్యంగ్యాస్త్రాలు సంధించింది. ప్రస్తుతం ప్రధాని 'అక్యూట్ ఎక్రోనిం-ఐటిస్' అనే వ్యాధిలో బాధపడుతున్నారని వ్యాఖ్యనించింది. 20 ఏళ్ల మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని(ఎంజీనరేగా) మోదీ ప్రభుత్వం ఒక్క రోజులోనే కూల్చివేసిందని ఆరోపించింది. సరిగ్గా పరిశీలించకుండానే పార్లమెంట్?లో వీబీ జీ రామ్? జీ 2025 బిల్లుకు ఆమోదం పొందిందని రాహుల్ల్ గాంధీ ఆరోపించారు. అంతేకాకుండా దీనిని గ్రామ వ్యతిరేక బిల్లుగా అభివర్ణించారు ఈ మేరకు ఎక్స్?లో పోస్ట్ చేశారు. 'ఈ కొత్త పథకం హక్కుల, డిమాండ్ ఆధారిత హామీని కూల్చివేసింది. దిల్లీ నుంచి నియంత్రించే రేషన్ పథకంగా మారుస్తుంది. ముఖ్యంగా వెనుకబడిన వర్గాల బలాన్ని బలహీనపరచడం, అధికారాన్ని కేంద్రీకరించడం, ఆపై సంస్కరణల పేరుతో నినాదాలను అమ్ముకోవడమే ప్రధాని మోదీ లక్ష్యాలు. నరేగా పథకం వల్ల దోపిడీ బాధ, వలసలు తగ్గాయి. వేతనాలు పెరిగి, పరిస్థితులు మెరుగుపడ్డాయి. అదే సమయంలో గ్రామీణ మౌలిక సదుపాయాలను నిర్మించి పునరుద్ధరించాయి. ఆ పరపతిని ఈ ప్రభుత్వం విచ్ఛిన్నం చేయాలనుకుంటోంది. కొవిడ్ సయమంలో నరేగా అంటే ఏమిటో చూశాం. ఆ సయమంలో జీవనోపాధి లేనప్పుడు కోట్లాది మంది ఆకలి, అప్పుల ఊబిలో కూరుకుపోకుండా కాపాడింది. బిల్లును స్టాండింగ్ కమిటీకి పంపాలనే ప్రతిపక్ష డిమాండ్ తిరస్కరించబడింది. కోట్లాది మంది కార్మికులను ప్రభావితం చేసే గ్రామీణ సామాజిక ఒప్పందాన్ని తిరిగి మార్చే చట్టాన్ని కమిటీ పరిశీలన, నిపుణుల సంప్రదింపులు, ప్రజా విచారణలు లేకుండా ఎప్పటికీ అమలు చేయకూడదు. ప్రపంచంలోనే అత్యంత విజయవంతమైన పేదరిక నిర్మూలన, సాధికారత కార్యక్రమాలలో నరేగా ఒకటి. ఈ ప్రభుత్వం గ్రామీణ పేదల చివరి రక్షణ రేఖను నాశనం చేయనివ్వం. ఈ చట్టాన్ని ఉపసంహరించుకునేలా దేశవ్యాప్తంగా ఒక ఫ్రంట్‌ను నిర్మించడానికి మేం కార్మికులు, పంచాయతీలు, రాష్ట్రాలతో కలిసి నిలబడతాం' అని రాహుల్ గాంధీ పోస్ట్?లో రాసుకొచ్చారు.



## సీఎం రేవంత్ పిలుపు మేరకే

# మావోలు లొంగిపోయారు

- కామారెడ్డికి చెందిన రాష్ట్ర కమిటీ సభ్యుడు ఎర్రగుళ్ల రవి లొంగుబాటు
- ఆరుగురు ఒడిశా, ఛత్తీస్‌గఢ్‌కు చెందిన డివిజన్ కమిటీ సభ్యుల లొంగుబాటు

హైదరాబాద్, డిసెంబర్ 19: తెలంగాణలో భారీగా మావోయిస్టులు పోలీసుల ఎదుట లొంగిపోయారు. దాదాపు 41 మంది మావోయిస్టులు (శుక్రవారం) డీజీపీ శివధర్ రెడ్డి ముందు సరెండర్ అయ్యారు. మావోయిస్టులు లొంగిపోవడంపై డీజీపీ మీడియాతో మాట్లాడుతూ... 24 ఆయుధాలతో 41 మంది మావోయిస్టులు పోలీసుల ముందు లొంగిపోయినట్లు తెలిపారు. ఏకే-47లు 3, ఎల్ఎమ్‌జీ 1, ఎస్ఎల్ఆర్ రైఫిళ్లు 5, ఇన్సాస్ రైఫైళ్ళు 7, బీజీఎల్ గన్ 1, 303 రైఫైళ్ళు 4, సింగిల్ షాట్ రైఫైల్ 1 , ఎయిర్ గన్స్ 2 మొత్తం 24 ఆయుధాలను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. లొంగిపోయిన 41 మందిలో ఇద్దరు తెలంగాణ వారు కాగా. 39 మంది ఛత్తీస్‌గఢ్‌కు చెందిన వారు ఉన్నారన్నారు. అలాగే 11 మంది గెరిల్లా ఆర్మీ బెటాలియన్ చెందిన వారు ఉన్నట్లు తెలిపారు. 24 ఏళ్లుగా అండర్ గ్రౌండ్‌లో ఉన్న తెలంగాణాకు చెందిన ఎర్ర ల్ల రవి అలియాస్ సంతోష్ , ప్రవీణ్ లొంగిపోయారని అన్నారు. అలాగే కనికారుపు ప్రభంజన్ పార్టీ సభ్యుడు, పీడీఎస్ సభ్యుడు, రెండో రీజినల్ కమాండ్ ఆఫ్ తెలంగాణా స్టేట్‌కు కు చెందిన 5 మంది, కొత్తగూడెం, అల్లూరు సీతరామ రాజు డీవీసీ స్టేట్ కమిటీ క్యాడర్‌కు చెందిన నలుగురు సరెండర్ అయినట్లు చెప్పారు. అమరవీరుల దినోత్సవం సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన పిలుపు మేరకు మావోయిస్టులు లొంగుపోయారని డీజీపీ వెల్లడించారు. ప్రాణాలు కాపాడుకోడానికి తెలియని ప్రదేశాలకు వెళ్లాలని మావోయిస్టు పార్టీ ఒత్తిడి చేసిందని.. ఇలాంటి పరిస్థితుల్లో వేరే ప్రాంతాలకు వెళ్లడం కష్టంగా భావించి మావోలంతా లొంగిపోయినట్లు తెలిపారు. డివిజనల్ కమిటీ సభ్యులకు రూ. 4 లక్షలు, సభ్యులకు రూ.4 లక్షల రివార్డు అందజేస్తున్నామన్నారు. ఆయుధాలతో లొంగిపోతే వారికి మరింత నగదును రివార్డ్స్ కింద అందజేస్తున్నామని చెప్పారు. కోటి 47 లక్షల రివార్డ్స్ అందిస్తున్నామని.. తక్షణ సహాయం కింద రూ.25 వేలు ఇస్తున్నట్లు తెలిపారు. తెలంగాణాలో ఈ ఏడాది 509 మంది మావోయిస్టులు లొంగిపోయారన్నారు. తెలంగాణకు చెందిన 54 మంది ఇంకా అజ్ఞాతంలో ఉన్నట్లు గుర్తించినట్లు తెలిపారు. ఇందులో 5 మంది సెంట్రల్ కమిటీలో ఉన్నారని , 8 మంది స్టేట్ కమిటీలో ఉన్నారన్నారు. అలాగే 13 మంది డివిజన్ కమిటీ , 12 మంది కింద స్థాయిలో సభ్యులుగా ఉన్నట్లు చెప్పారు. వీరిలో 48 మంది వేరే రాష్ట్రాల్లో పని చేస్తున్నారని.. 7 గురు మాత్రమే తెలంగాణాలో ఉన్నట్లు గుర్తించినట్లు డీజీపీ శివధర్ రెడ్డి పేర్కొన్నారు.




## తమిళనాడులో 97 లక్షలు, గుజరాత్‌లో 73 లక్షల ఓట్లు తొలగింపు



న్యూఢిల్లీ: త్వరలో అసెంబ్లీ ఎన్నికలు జరుగనున్న తమిళనాడులో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ అనంతరం ముసాయిదా ఓటర్ల జాబితాను ఎన్నికల కమిషన్ శుక్రవారంనాడు విడుదల చేసింది. డిసెంబర్ 19వ తేదీ శుక్రవారం నాటికి 6.41 కోట్ల ఓటర్లకు గాను 5.43 కోట్ల మంది దరఖాస్తులు సమర్పించారు. రికార్డు స్థాయిలో 97 లక్షల మందికి పైగా (15 శాతం) ఓటర్లను జాబితా నుంచి తొలగించారు. సవరణ తర్వాత తమిళనాడులో మొత్తం ఓటర్ల సంఖ్య 5.43 కోట్లుగా తేలింది. ఎస్ఆర్ఎఫ్ మొదటి ఫేజ్‌లో మొత్తం 6,41,14,587 మంది ఓటర్లకు గాను రికార్డు స్థాయిలో 5,43,76,755 ఓటర్లు ఎన్యూమరేషన్ ఫారంలు సమర్పించారని, ఓటర్ల పార్టిషిపేషన్ 84 శాతం ఉందని తమిళనాడు సీఈఓ కార్యాలయం తెలిపింది. తొలగింపులో 26 లక్షల 94 వేల 672 మందిని మరణించిన ఓటర్లుగా తేల్చింది. 66,44,881 మంది ఓటర్లు బదిలీ అయ్యారని, మరో 3,39,278 మంది వేర్వేరు ప్రాంతాల్లో ఓటర్లుగా ఉన్నారని తెలిపింది.

## పంచాయతీ ఎన్నికలపై

# రామచందర్ రావు కీలక వ్యాఖ్యలు

హైదరాబాద్ :తెలంగాణలో గ్రామ పంచాయతీ ఎన్నికలు పూర్తయ్యాయి. తాజాగా ఎన్నికల ఫలితాలు, ట్రెండ్స్ పై బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రామచంద్రరావు నిర్మల్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో మాట్లా డారు. గత ఎన్నికలతో పోల్చితే ఈసారి బీజేపీ గణనీయమైన పురోగతి సాధించిందని అన్నారు. గతంలో ప్రాతినిధ్యం లేని జిల్లాల్లో కూడా ఈసారి బీజేపీకి మంచి ఓటింగ్ పడింది. కేంద్రం తీసుకువస్తున్న పథకాలు ప్రజల్లోకి వెళ్తున్నాయి. ఈ క్రమంలోనే రోజు రోజుకీ బీజేపీపై ప్రజలకు విశ్వాసం పెరిగిపోతుంది. గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు కేంద్ర ప్రభుత్వం నిధులతో జరుగుతున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం నిధులను తమ స్వలాభం కోసం ఖర్చు చేయకుండా చూడాలంటే రానున్న ఎన్నికల్లో బీజేపీని గెలిపించాలని కోరారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు తమ విజయాల గురించి గొప్పలు చెప్పుకుంటున్నాయి. చాలా చోట్ల అధికార దుర్వినియోగానికి పాల్పడ్డాయని విమర్శించారు. కానీ బీఆర్ఎస్ - కాంగ్రెస్ పార్టీ వేర్వేరు కాదు.. రెండో ఒక్కటే. మహాత్మా గాంధీ అంటే బీజేపీకి ఎంతో గౌరవం, రామరాజ గ్రామస్వరాజ్యం కోసమే ఉపాధి హామీ పథకం పేరు మార్చడం జరిగిందని అన్నారు. ఉపాధి హామీ పథకం ఇంతకు ముందు 100 రోజులు ఉంటే దాన్ని కేంద్ర ప్రభుత్వం 120 రోజులకు పెంచింది.. దీని వల్ల ఎంతో మంది నిరుపేదలకు లాభం చేకూరుతుందని తెలిపారు.



## కేంద్ర మంత్రితో భేటీ దుగరాజపట్నంకు

# సహకరించండి



న్యూఢిల్లీ, డిసెంబర్ 19: ఆంధ్రప్రదేశ్‌లోని దుగరాజుపట్నంలో నేషనల్ మెగా షిప్ బిల్డింగ్, షిప్ రిపేర్ క్లస్టర్ అభివృద్ధికి సహకరించాలని కేంద్ర పోర్టులు, షిప్పింగ్, జల రవాణా శాఖ మంత్రి సర్బానంద సోనోవాల్‌కు సీఎం చంద్రబాబు విజ్ఞప్తి చేశారు. న్యూఢిల్లీ పర్యటనలో భాగంగా సీఎం చంద్రబాబు నాయుడు శుక్రవారం కేంద్ర మంత్రి సర్బానంద సోనోవాల్‌తో సమాశమయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రానికి సంబంధించిన పలు అంశాలను కేంద్ర మంత్రి దృష్టికి ఆయన తీసుకువెళ్లారు. దుగరాజపట్నంలో నేషనల్ మెగా షిప్‌బిల్డింగ్ అండ్ షిప్ రిపేర్ క్లస్టర్ ఏర్పాటు కోసం తాము పూర్తి సన్నద్ధంగా ఉన్నామన్నారు. ఈ ప్రాజెక్టు కోసం 3,488 ఎకరాల భూమి సమకూర్చేందుకు అంగీకారం తెలిపారు. ప్రాజెక్టుకు సంబంధించిన టెక్నో - ఎకనామిక్ ఫీజిబిలిటీ రిపోర్ట్ సిద్ధమైందన్నారు. నౌక నిర్మాణానికి అనుబంధంగా ఎమ్ఎస్ఎమ్ఈ యూనిట్లు, కామన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌తో సమగ్ర క్లస్టర్‌గా అభివృద్ధి చేసేలా ప్రణాళికలు సిద్ధం చేస్తామని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం - 2014లో పేర్కొన్న అంశాలకు అనుగుణంగా ఈ ప్రాజెక్టుకు ప్రాధాన్యత ఇవ్వాలని కేంద్ర మంత్రిని ఆయన కోరారు. దుగరాజపట్నాన్ని నేషనల్ మెగా షిప్ బిల్డింగ్ క్లస్టర్‌గా త్వరితగతిన ఆమోదించాలని సీఎం చంద్రబాబు కోరారు. అలాగే ఫిషింగ్ హార్బర్లకు కేంద్రం సాయం చేయాలన్నారు. ఫేజ్ -1లో చేపట్టిన నాలుగు ఫిషింగ్ హార్బర్లకు అదనపు నిధులు కేటాయించాలని సీఎం కోరారు. మత్స్యకారుల జీవనోపాధి మెరుగుదల కోసం ఫిషింగ్ హార్బర్ల నిర్మాణాన్ని ప్రతిష్ఠాత్మకంగా చేపట్టామని కేంద్ర మంత్రికి సీఎం చంద్రబాబు వివరించారు. ఫేజ్-1లో జువ్వల దిన్నె, నిజాంపట్నం, మచిలీపట్నం, ఉప్పాడ ఫిషింగ్ హార్బర్లను రూ.1361.49 కోట్లతో చేపట్టామని సోదాహరణగా వివరించారు. జువ్వల దిన్నె హార్బర్‌కు మాత్రమే కేంద్రం నుంచి రూ.138.29 కోట్లు మంజూరు అయ్యాయని వెల్లడించారు. ఇప్పటి వరకు రాష్ట్ర ప్రభుత్వం రూ.782.29 కోట్లు ఖర్చు చేసిందని తెలిపారు. మిగిలిన మూడు హార్బర్లకు కేంద్ర నుంచి సాయం ఇంకా అందలేదని చెప్పారు. ఫేజ్ -1 పూర్తి కోసం ఇంకా రూ.440.91 కోట్లు అవసరం ఉందని కేంద్రమంత్రి దృష్టికి సీఎం తీసుకు వెళ్లారు.

## పంచాయతీ ఎన్నికలు అయిపోయాయి

# ఇక పంచాయితీలు పక్కనబెట్టండి

హైదరాబాద్: పార్లమెంట్ ఎన్నికల్లో గెలవడం సులభం కానీ.. పంచాయతీ ఎన్నికల్లో గెలవడం కష్టమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ అన్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు సిరిసిల్ల జిల్లాలో కాంగ్రెస్ 10 సీట్లు గెలవలేదని. కానీ ఇప్పుడు బీఆర్ఎస్ 80 గ్రామాల్లో గెలిచిందని తెలిపారు. సిరిసిల్ల నియోజక వర్గంలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్‌లు, వార్డు సభ్యులతో రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని తెలంగాణ భవన్‌లో సమావేశమైన కేటీఆర్.. వారికి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామ పంచాయతీ ఎన్నికలు అయిపోయాయి కాబట్టి.. పగలు, పంచాయితీలో పక్కనబెట్టి కలిసికట్టుగా ఉండాలని పిలుపునిచ్చారు. సిరిసిల్ల ప్రజలు గులాబీ జెండాను గుండెలను హత్తుకున్నారని కేటీఆర్ అన్నారు. పంచాయతీ ఎన్నికల్లో కొన్ని చోట్ల రెండు వైపులా బీఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థులే నిలబడ్డారని తెలిపారు. త్వరలోనే ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు జరగబోతున్నాయని పేర్కొన్నారు. సిరిసిల్లలో ఉన్న 57 ఎంపీటీసీ స్థానాలు గెలిచేలా కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. అందరూ కలిసి కాంగ్రెస్‌పై కొట్లాడాల న్నారు. గులాబీ గెలుపును చూసి కాంగ్రెస్ పరేషన్ అయితోందని తెలిపారు. ఓడిపోయిన అభ్యర్థు లు కూడా ధైర్యంగా ఉండాలని ధైర్యం చెప్పారు. రానున్న ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో పోటీచే యాలన్నారు. పాత తరం నాయకులు, కొత్త తరాన్ని కలుపుకుంటూ ముందుకుపోవాలన్నారు. సీఎం రేవంత్ రెడ్డి అప్పటికప్పుడు మాటలు మారుస్తున్నారని కేటీఆర్ అన్నారు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న రేవంత్ రెడ్డి మొదట 66 శాతం సర్పంచ్ స్థానాలు గెలిచామని చెప్పారని తెలిపారు.



## దేశంలోనే బెస్ట్ ఫిల్మ్ మేకర్స్ స్టేట్‌గా

# తెలంగాణ నిలవాలి

హైదరాబాద్, డిసెంబర్ 19: దేశంలోనే ఫిల్మ్ మేకర్స్‌కి బెస్ట్ స్టేట్‌గా తెలంగాణను మార్చాలని రాష్ట్ర సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. శుక్రవారం నాడు నగరంలో జరిగిన హైదరాబాద్ ఇంటర్నేషనల్ షార్ట్ ఫిల్మ్ ఫెస్టివల్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి హాజరయ్యారు. గౌరవ అతిథిగా పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు కూడా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడిన మంత్రి వెంకట్ రెడ్డి.. ఈ కార్యక్రమంలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందన్నారు. హైదరాబాద్ ఇంటర్నేషనల్ షార్ట్ ఫిల్మ్ ఫెస్టివల్ - 2025.. మన హైదరాబాద్‌కు, మన తెలంగాణకు ఒక మంచి ఆరంభం అని పేర్కొన్నారు. హైదరాబాద్ అంటేనే సినిమాగా పేరుగాంచిందన్నారు. దేశం నలుమూలల నుంచి ఇక్కడికి వచ్చి సినిమాలు చేస్తున్నారని పేర్కొన్నారు. పెద్ద సినిమాలు ఒకవైపు.. షార్ట్ ఫిల్మ్స్ మరోవైపు తీయడం వల్ల హైదరాబాద్ పేరు ప్రఖ్యాతలు మరింత పెరుగుతున్నాయని చెప్పుకొచ్చారు. కొత్త టాలెంట్ ఎక్కువగా షార్ట్ ఫిల్మ్స్ నుంచి వస్తోందన్నారు మంత్రి. షార్ట్ ఫిల్మ్స్ యువతకు ఫ్రీడమ్ ఇస్తాయని.. కొత్తగా ఆలోచించడానికి.. కొత్తగా ట్రై చేయడానికి.. తమ కథని తమ స్టైల్‌లో చెప్పడానికి.. అవకాశాన్ని కల్పిస్తాయన్నారు కోమటిరెడ్డి.



# ఈశ్వరీ బాయి మెమోరియల్ నర్సింగ్ కాలేజీ ఫేర్ వెల్ ఫ్రెషర్స్ డే వేడుకలలో కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్

**వస్తవా తెలంగాణ డైలీ న్యూస్ కంటోన్మెంట్/20.** ఈశ్వరీ బాయి మెమోరియల్ స్కూల్ ఆఫ్ నర్సింగ్ కళాశాల ఫేర్ వెల్ ఫ్రెషర్స్ డే వేడుకలు శుక్రవారం మారేడ్ పల్లి మల్టీ పర్పస్ ఫంక్షన్ హాల్ లో కళాశాల యాజమాన్యం వారు నిర్వహించారు . ఈ వేడుకలకు యాజమాన్యం ఆహ్వానం మేరకు కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. వేదికపై విద్యార్థినీ, విద్యార్థులకు మెరిట్ స్కాలర్ షిప్ లు, అకడమిక్ సర్టిఫికెట్ లను ఎమ్మెల్యే అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ సమాజానికి సేవ చేసే అద ృష్టం నర్సు ల రూపంలో మీకు వచ్చిందని, హాస్పటల్స్ లో మీది తల్లి పాత్ర వంటిదని, మీ సేవల ద్వారా ప్రజలకు ఆత్మీయులుగా మారి, మిమ్మల్ని కన్న తల్లిదండ్రులకు, విద్య నేర్పిన గురువులకు, కళాశాల యాజమాన్యానికి మంచి పేరు తీసుకురావాలని చెప్పారు. పేద, మధ్యతరగతి విద్యార్థినీ , విద్యార్థులకు అందుబాటులో మంచి విద్యని అందిస్తూ ఇంత మంచి కార్యక్రమంలో తనను భాగస్వామ్యం చేసినందుకు కళాశాల మేనేజింగ్ డైరెక్టర్ రామచంద్రా రెడ్డి, డాక్టర్ క ృషా? రెడ్డి, శ్రీమతి మేఘనా రెడ్డి గార్లకు ఎమ్మెల్యే ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ షైనీ జాన్, స్కూల్ హెడ్ విజిత వాణి, కాంగ్రెస్ నాయకులు బద్రీనాథ్ యాదవ్, అరవింద్ యాదవ్ లు పాల్గొన్నారు.




# అన్నిదానాల కన్న అన్నదానం మిన్న జంపన ప్రతాప్



**వస్తావా తెలంగాణ కంటోన్మెంట్ 20/**అమావాస్య పురష్కరించుకొని న్యూ బోయినపల్లి బాపూజీనగర్ శ్రీ దేవి నల్ల పోచమ్మ ఆలయం. చిన్నతోకట్ట కట్టమైసమ్మ ఆలయా ల వద్ద ఆలయ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్ ముఖ్య అతిథిగా హాజరై ఆలయల్లో కొలువై ఉన్న అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదానం ప్రారంభించి పాల్గొన్నారు.. అనంతరం జంపన ప్రతాప్ మాట్లాడుతూ పేదలకు ఒక పూట భోజనం అందించేందుకు దాతలు ముందుకు రావాలని అన్ని దానాల కన్న అన్నదానం మిన్న అని అన్నారు... బాపూజీనగర్ నల్లపోచమ్మ ఆలయకమిటీ సభ్యులు ప్రేమ్ ముదిరాజ్ మాట్లాడుతూ గత 34 యేండ్లుగా ప్రతి నెల అమావాస్య రోజు అన్నదానం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం లో హ్యూమన్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు ప్రకాష్ బాంటియా, ఆలయ కమిటీ సభ్యులు. అజిత్ కళ్యాణ్. పుట్టి నర్సింహా... శ్రీకాంత్. రామరావు. క ృష?. అరుణ్ యాదవ్. క్రాంతి తదితరులు పాల్గొన్నారులి.

# సైబరాబాద్ కమిషనరేట్ డ్యూటీ మీట్‌లో జీడిమెట్ల ఎస్సై ప్రేమ్ సాగర్ ప్రతిభ సాధించిన 5 మెడల్స్

**- డీజీపీ చేతుల మీదుగా మెడల్స్ అందుకున్న ఎస్సై ప్రేమ్ సాగర్‌కు సీపీ, డీసీపీ, ఏసీపీ అభినందనలు**

**జీడిమెట్ల, కుత్బుల్లాపూర్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు**

సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో గత నాలుగు రోజులుగా నిర్వహించిన డ్యూటీ మీట్‌లో జీడిమెట్ల పోలీస్ స్టేషన్‌కు చెందిన ఎస్సై ప్రేమ్ సాగర్ అసాధారణ ప్రతిభను చాటుకున్నారు. ఈ డ్యూటీ మీట్‌లో మొత్తం ఐదు మెడల్స్ సాధించి జీడిమెట్ల పోలీస్ శాఖకు గౌరవం తీసుకువచ్చారు. ప్రేమ్ సాగర్ సాధించిన మెడల్స్ వివరాలు ఇలా ఉన్నాయి:/గోల్డ్ మెడల్స్ (2): లా, ఫోరెన్సిక్ సైన్స్, సిల్వర్ మెడల్స్ (2): ఫోటోగ్రఫీ, మెడికో లీగల్, బ్రాంజ్ మెడల్ (1): హ్యాండ్లింగ్, లిఫ్టింగ్, ప్యాకింగ్. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర డీజీపీ స్వయంగా ఎస్సై ప్రేమ్ సాగర్‌కు మెడల్స్ అందజేశారు. ఆయన ప్రతిభను గుర్తించిన



సైబరాబాద్ కమిషనర్ ఆఫ్ పోలీస్ (సీపీ), బాలానగర్ డీసీపీ, బాలానగర్ ఏసీపీలు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. గతంలో కూడా ప్రేమ్ సాగర్ జాతీయ స్థాయిలో నిర్వహించిన డ్యూటీ మీట్‌లో ఎంపికై తన సత్తా చాటిన విషయం గమనార్హం. భవిష్యత్తులో మరిన్ని మెడల్స్ సాధించి, జీడిమెట్ల పోలీస్ స్టేషన్ పేరును జాతీయ స్థాయిలో మరింత ఉన్నతంగా నిలబెట్టాలని గడ్డం మల్లేష్ ఇన్స్పెక్టర్ ఎస్సై ప్రేమ్ సాగర్‌ను అభినందిస్తూ ఆకాంక్షించారు. ప్రేమ్ సాగర్ సాధించిన ఈ ఘనత పోలీస్ శాఖలోని యువ అధికారులకు ఆదర్శంగా నిలుస్తోందని అధికారులు పేర్కొన్నారు.

# అమ్మవాస్య ను పురస్కరించుకొని బొల్లారం అన్నదానం



**వస్తావా తెలంగాణ కంటోన్మెంట్ /20.**మహంకాళి దేవాలయ కమిటీ సభ్యుడు బాలరాజ్ గారి ఆహ్వానంతో, ఈ రోజు తెలంగాణ రాష్ట్ర బేవరేజెస్ మాజీ చైర్మన్ గజ్జెల నాగేశ్ గారు బొల్లారం లో ని మహంకాళి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా దేవాలయ కమిటీ సభ్యులు గజ్జెల నాగేశ్ గారిని శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకుడు జంగాల మురళి యాదవ్ గారు, కమిటీ సభ్యుడు మరియు కాంగ్రెస్ సీనియర్ నాయకుడు బాలరాజ్ గారు, వినోద్ గారు, బీజేపీ నాయకుడు ధనంజయ చారి గారు, బీఆర్ఎస్ నాయకుడు కనకయ్య, జగన్ తదితరులు పాల్గొన్నారు.

# ఏరోనాటిక్స్ కాలనీ పార్కు అభివృద్ధికి డిప్యూటీ కమిషనర్‌కు వాకింగ్ బ్యాచ్ వినతి

**- ప్రజల ఆరోగ్యానికి దోహదపడేలా మౌలిక వసతులు కల్పించాలని కోరిన వాకింగ్ బ్యాచ్ సభ్యులు**


**కుత్బుల్లాపూర్, వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు.**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని ఏరోనాటిక్స్ కాలనీ పార్కు అభివ ృద్ధి కోసం అక్కడి వాకింగ్ బ్యాచ్ సభ్యులు డిప్యూటీ కమిషనర్‌ను బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు. పార్కును ప్రజలకు మరింత అనుకూలంగా, ఆరోగ్యకరమైన వాతావరణంతో అభివ ృద్ధి చేయాలని వారు కోరారు. ఈ సందర్భంగా వాకింగ్ ట్రాక్‌ల మరమ్మత్తులు, సరైన లైటింగ్ ఏర్పాటు, వ్యాయామ పరికరాల ఏర్పాటు, పచ్చదనం పెంపొందించడం, తాగునీటి సదుపాయాలు వంటి మౌలిక



వసతులు కల్పించాలని డిప్యూటీ కమిషనర్ ద ృష్టికి తీసుకువచ్చారు. పార్కు అభివ ృద్ధి జరిగితే కాలనీ వాసులు, ముఖ్యంగా వ ృద్ధులు, యువత ఆరోగ్య పరిరక్షణకు ఎంతో ఉపయోగపడుతుందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వాకింగ్ బ్యాచ్ సభ్యులు పుట్టా భూలక్ష్మణ్, రామారావు, నాగేశ్వరరావు, కిషన్ బాషా, సంజయ్ గుప్తా, శివప్రసాద్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. అధికారులు సానుకూలంగా స్పందించి పార్కు అభివ ృద్ధికి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు. పార్కు అభివ ృద్ధి ద్వారా ఏరోనాటిక్స్ కాలనీ ప్రజలకు ఆరోగ్యకరమైన జీవనశైలి మరింత బలపడుతుందని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# జవహర నాగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో వ్యక్తి అదృశ్యం



**కాప్ర మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా కాప్ర మండలం జవహర్ నాగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక వ్యక్తి కనబడుటలేదు అని ఫిర్యాదు చేశారు. వివరాల్లోకి వెళ్తే ఇలా ఉన్నాయి. బాలమల్లు, 60 సంవత్సరాల వయస్సు,తండ్రి : నర్సయ్య,. ఫిర్యాదు దారుడు గడ్డం వంశీ ఇంటికి నర్సయ్యా వచ్చి 18.12.2025న రాత్రి 7:30 గంటలకు బాలాజీనగర్‌లోని తన సోదరి కిష్టవ్వ నివాసానికి వెళ్తున్నానని చెప్పి ఇంటి నుండి బయలుదేరారని పేర్కొన్నారు. రాత్రి 11:00 గంటలకు, ఫిర్యాదుదారునికి కిష్టవ్వ కుమారుడు సురేష్ నుండి ఫోన్ వచ్చింది,. తన తండ్రి అక్కడికి చేరుకోలేదని సమాచారం ఇచ్చాడు అని తెలిపాడు. ఫిర్యాదుదారుడు తన తండ్రి కోసం తెలిసిన అన్ని ప్రదేశాలలో వెతికి బంధువులను విచారించాడు, కానీ అతని ఆచూకీ కనుగొనబడలేదు. అందువల్ల, తన తండ్రి ఆచూకీ కి అవసరమైన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు దారుడు గడ్డం వంశీ అభ్యర్థించారు. అందువల్ల కేసు నమోదు చేయబడింది మరియు దర్యాప్తు కొనసాగుతోంది. ఫిర్యాదుదారుడి వివరాలు ప్రకారం : . గడ్డం వంశీ, తండ్రి బాలమల్లు, వయస్సు: 28 సంవత్సరాలు, వ ృత్తి: డ్రైవర్, కులం: మాదిగ, నివాసం: సంగమిత్ర వ ృద్ధాశ్రమం దగ్గర, డెంటల్ కళాశాల, జవహర్‌నగర్, కాప్ర (మం), మేడ్చల్ (జిల్లా), సెల్: 8328208342. తప్పిపోయిన వ్యక్తి వివరాలు: బాలమల్లు, %ూా/శీ% లేట్ నర్సయ్య, వయస్సు 60 సంవత్సరాలు,: ఇల్లు, నివాసం: చట్కపల్లి (ఊరు), జగదేవ్‌పూర్ (మం), ఎత్తు: 5.9', రంగు: గోధుమరంగు, భాషలు: తెలుగు. .

# ప్రగతి నగర్ పార్కులో అక్రమ నిర్మాణాల తొలగింపునకు హైడ్రా కార్యాలయంలో ఫిర్యాదు

**- సర్వే నంబర్లు 178, 179లోని పార్కును పరిరక్షించాలని డిమాండ్ చేసిన ఆకుల సతీష్ టీమ్**




**కుత్బుల్లాపూర్, వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు..**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని ప్రగతి నగర్ ప్రాంతంలో, ప్రగతి స్కూల్‌కు ఆనుకొని ఉన్న ప్రభుత్వ పార్కులో అక్రమంగా నిర్మించిన మూడు గదులను వెంటనే తొలగించి, పార్కుకు ఫెన్సింగ్ ఏర్పాటు చేయడంతో పాటు మౌలిక వసతులు కల్పించాలని కోరుతూ ఆకుల సతీష్ టీమ్ హైడ్రా కార్యా





లయంలో ఫిర్యాదు చేసింది. ప్రగతి నగర్‌లోని సర్వే నంబర్లు 178, 179 పరిధిలో ఉన్న ఈ పార్కు ప్రజలకు ఉపయోగపడే విధంగా అభివ ృద్ధి చెందాల్సిన అవసరం ఉన్నప్పటికీ, అక్రమ నిర్మాణాల కారణంగా పార్కు విస్తీర?ం తగ్గుతూ, ప్రజల వినియోగానికి అడ్డంకులు ఏర్పడుతున్నాయని ఫిర్యాదులో పేర్కొన్నారు. ముఖ్యంగా పిల్లలు, వ ృద్ధులు, మహిళలు విశ్రాంతి తీసుకునే పచ్చని ప్రదేశంగా ఉన్న ఈ పార్కును కాపాడాల్సిన బాధ్యత అధికారులపై ఉందని ఆకుల సతీష్ టీమ్ స్పష్టం చేసింది. అక్రమ నిర్మాణాలను తొలగించి, పార్కు చుట్టూ పక్కా ఫెన్సింగ్ ఏర్పాటు చేయడం, వాకింగ్ ట్రాక్, లైటింగ్, బెంచీలు, మొక్కల పెంపకం వంటి మౌలిక సదుపాయాలు కల్పించాలని వారు డిమాండ్ చేశారు. అలాగే భవిష్యత్తులో ఇలాంటి అక్రమ ఆక్రమణలు జరగకుండా కఠిన చర్యలు తీసుకోవాలని హైడ్రా అధికారులను కోరారు. ఈ ఫిర్యాదుపై స్పందించిన హైడ్రా అధికారులు త్వరలోనే పరిశీలన జరిపి తగిన చర్యలు తీసుకుం టామని హామీ ఇచ్చినట్లు ఆకుల సతీష్ టీమ్ తెలిపింది. ప్రజల కోసం కేటాయించిన ప్రభుత్వ భూములను రక్షించడంలో తమ పోరాటం కొనసాగుతుందని వారు స్పష్టం చేశారు.

## కోడకండ్ల లోనీ పలు పార్టీ నాయకులు హరీష్ రావు సమక్షం లో చేరికలు



**గజ్వేల్ నియోజకవర్గం వాస్తవ తెలంగాణ న్యూస్/**
సిద్దిపేట జిల్లా గజ్వేల్ నియోజకవర్గం గజ్వేల్ మండలం కోడకండ్ల గ్రామం లోని కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పాందరి రవీందర్ రావు ఆధ్వర్యంలో సుమారు 50 మంది మాజీ మంత్రి హరీష్ రావు సమక్షంలో బి ఆర్ ఎస్ పార్టీ లో చేరారు.మన పార్టీ కుటుంబ సభ్యులకు అందరికీ గజ్వేల్ నియోజకవర్గ ఇంచార్జి వంటేరు ప్రతాప్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్, మండల పార్టీ అధ్యక్షుడు బెండే మధు, మద్ది రాజిరెడ్డి రమేష్ గౌడ్, మాజీ ఎంపీటీసీ అశోక్, వేణు మనోహర్ రావు, కొడిత్యాల భాస్కర్, లాంటి నాయకులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటారు అని అన్నారు. మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు మాట్లాడుతూ ఏ రాష్ట్రంలో అయినా పంచాయతీ ఎన్నికల్లో అధికార పార్టీ సర్పంచులు 80 నుండి 90 శాతం గెలుస్తారు,కానీ ప్రతిపక్షంలో ఉన్న మన బీఆర్ఎస్ పార్టీ 4000 లకు పైగా సర్పంచులతో 35-40 శాతం పంచాయతీలు గెలిచింది. రానున్న రోజుల్లో మన బిఆర్ఎస్ పార్టీ అధికారం లోకి వస్తుంది. కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎలాంటి ప్రలోభాలకు,కేసులకు,ఇబ్బందులకు గురిచేసినా బిఆర్ఎస్ పార్టీ మీకు అండగా ఉంటుందని అని హరీష్ రావు భరోసా ఇచ్చారు.

## ఇక్కడ చదివిన వారికి సులువుగా కార్పొరేట్ విద్యాలయాల్లో జాబ్!



**ఖమ్మం** నగరంలో ప్రభుత్వ వ్యాయామ విద్య కళాశాల 2011 సంవత్సరంలో ప్రారంభమైంది. మొదట చేరిన 100 మందిలో 20 మంది మాత్రమే అమ్మాయిలు ఉన్నారు. అప్పటి నుంచి వారి సంఖ్య క్రమక్రమంగా పెరుగుతోంది. ప్రస్తుతం ఇక్కడి కళాశాలలో అబ్బాయిలు 35 మంది, అమ్మాయిలు 65 మంది తమ కోర్సును చదువుతున్నారు. వ్యాయామ విద్యనభ్యసించేందుకు ఎందుకు ఆసక్తి కనబరుస్తున్నారనే ప్రశ్నకు భిన్నమైన రంగంలోకి అడుగుపెడదామనే ఉద్దేశంతో వస్తున్నామని పలువురు యువతులు జవాబిస్తున్నారు.ఫిజికల్? ఎడ్యుకేషన్?కు సంబంధించిన డిగ్రీ పట్టా ఉంటే కొలువు సులువుగా లభిస్తుందని యువతులు చెబుతున్నారు. లేనిపక్షంలో కోచ్‌గా ఎదిగే అవకాశాలు కూడా ఉన్నాయని వివరిస్తున్నారు. ఇంతకుముందు వ్యాయామ డిగ్రీ అభ్యసించిన అనేకమంది యువతులు మంచి మంచి కార్పొరేట్ విద్యాలయాల్లో భారీ వేతనాలతో కోచ్‌లుగా పనిచేస్తున్నారు. మరికొందరు స్థానికంగా స్పోర్ట్స్? ట్రైనింగ్ సెంటర్లను ప్రారంభించారు. ఆరోగ్యం, తగిన ఆదాయం రెండూ సమాంతరంగా ఉండే రంగం ఇదేనని కొందరు కళాశాల సీనియర్లు చెబుతున్నారు. లక్షలాది మంది పోటీపడుతూ మూస దారిలో వెళ్లే బదులు వ్యాయామ విద్యతో ఉపాధి అవకాశాలు సత్వరం లభిస్తాయని, అందుకే ఈ కోర్సుకు ప్రస్తుతం డిమాండ్ ఎక్కువగా ఉందని స్పష్టం చేస్తున్నారు.అత్యధిక మంది గురుకులాల నుంచే రాక : సాంఘిక సంక్షేమ, గిరిజన సంక్షేమ గురుకులాల్లో క్రీడలకు ఎక్కువగా ప్రాధాన్యమిస్తున్నారు. అంశమేదైనా వివిధ పాఠశాలలు, కళాశాలలు, క్రీడా సంఘాలు నిర్వహించే క్రీడాపోటీల్లో పాల్గొనే వారిలో 70 శాతం విద్యార్థులు గురుకులాలకు చెందిన వారే ఉంటున్నారు. ఇక్కడ ఎదుగుతున్న క్రీడా కారిణులు వ్యాయామ విద్యకు సంబంధించిన కోర్సుల్లో చేరేందుకు అమితాసక్తిని కనబరుస్తున్నారు. సీనియర్లను స్ఫూర్తిగా తీసుకొని జూనియర్లు సైతం బీపీఈడీ కోర్సులో చేరుతున్నారు. ఈ పరంపర ఇలానే కొనసాగుతోంది. దీంతో రాష్ట్రంలోని వ్యాయామ విద్య కళాశాలల్లో అమ్మాయిల సంఖ్య గణనీయంగా పెరుగుతోంది. ఖమ్మంలోని ప్రభుత్వ బీపీఈడీ కాలేజీలో ఇప్పటికే చేరిన విద్యార్థినుల్లో 97 శాతం మంది గురుకులాల నుంచి వచ్చిన వారే కావటం గమనించాల్సిన విషయం.జాతీయ స్థాయి క్రీడాకారిణులుగా : వ్యాయామ విద్య కళాశాలలో చేరిన విద్యార్థినుల్లో అనేకమంది ఏదో ఓ క్రీడాంశంలో నేషనల్? లెవల్? పోటీల్లో సత్తాచాటి పతకాలు(మెడల్స్?) పొందారు. కబడ్డీ, వాలీబాల్, ఖోఖోతో పాటు హాకీ క్రీడలోనూ రాణించిన వారు ఉన్నారు. హాకీ క్రీడలో జాతీయ పతకాన్ని రాణి అనే విద్యార్థిని సాధించారు. ఆరోగ్యం, తగిన ఆదాయం రెండూ సమాంతరంగా ఉండే రంగం ఇదేనని కొందరు కళాశాల సీనియర్లు చెబుతున్నారు. లక్షలాది మంది పోటీపడుతూ మూస దారిలో వెళ్లే బదులు వ్యాయామ విద్యతో ఉపాధి అవకాశాలు సత్వరం లభిస్తాయని, అందుకే ఈ కోర్సుకు ప్రస్తుతం డిమాండ్ ఎక్కువగా ఉందని స్పష్టం చేస్తున్నారు.అత్యధిక మంది గురుకులాల నుంచే రాక : సాంఘిక సంక్షేమ, గిరిజన సంక్షేమ గురుకులాల్లో క్రీడలకు ఎక్కువగా ప్రాధాన్యమిస్తున్నారు. అంశమేదైనా వివిధ పాఠశాలలు, కళాశాలలు, క్రీడా సంఘాలు నిర్వహించే క్రీడాపోటీల్లో పాల్గొనే వారిలో 70 శాతం విద్యార్థులు గురుకులాలకు చెందిన వారే ఉంటున్నారు. ఇక్కడ ఎదుగుతున్న క్రీడా కారిణులు వ్యాయామ విద్యకు సంబంధించిన కోర్సుల్లో చేరేందుకు అమితాసక్తిని కనబరుస్తున్నారు. ఆరోగ్యం, తగిన ఆదాయం రెండూ సమాంతరంగా ఉండే రంగం ఇదేనని కొందరు కళాశాల సీనియర్లు చెబుతున్నారు. లక్షలాది మంది పోటీపడుతూ మూస దారిలో వెళ్లే బదులు వ్యాయామ విద్యతో ఉపాధి అవకాశాలు సత్వరం లభిస్తాయని,త్రోబాల్‌లో బెస్ట్? ప్లేయర్?గా అమూల్య ఎంపికయ్యారు. జాతీయ స్థాయి కబడ్డీ పోటీల్లో శారద రాణిస్తున్నారు.“కళాశాలలో క్రమక్రమంగా విద్యార్థినుల సంఖ్య పెరుగుతోంది. వచ్చే రెండేళ్లలో మరింత ఎక్కువ మంది విద్యార్థులు చేరుతారు. పోటీలకు వెళ్తే మెడల్స్? ఖాయంగా గెలుచుకొస్తున్నారు. కార్పొరేట్ విద్యాసంస్థలు ఇక్కడే క్యాంపస్ ప్లేస్‌మెంట్లు నిర్వహించి ఉద్యోగాలు కల్పిస్తున్నాయి. కోర్సు పూర్తిచేసిన వారు ప్రస్తుతం ఎవరూ ఖాళీగా ఉండటం లేదు. ఉపాధి అవకాశాలను విద్యార్థినులు ఎప్పటికప్పుడే అందిపుచ్చుకుంటున్నారు” - డా.సీహెచ్ రవికుమార్, ఖమ్మం ప్రభుత్వ వ్యాయామ విద్య కళాశాల ప్రిన్సిపల్తెలంగాణ రాష్ట్రంలో వ్యాయామ విద్యకు ఆదరణ పెరుగుతున్న మాట వాస్తవమైనప్పటికీ కాలేజీల్లో మాత్రం పలు సమస్యలు విద్యార్థులను, ఆచార్యులను వెంటాడుతూనే ఉన్నాయి. ఇందులో ప్రధానమైంది ఉపాధ్యాయుల కొరత. క్రీడా మైదానంలో ప్రాక్టికల్స్ చేసేటప్పుడు అవసరమైన పరికరాలు సమకూర్చాల్సి ఉంది. కొన్ని కళాశాలల్లో భవనాలు శిథిలావస్థకు వచ్చాయి. అక్కడక్కడా విద్యార్థుల కోసం వసతి గ ృహాలు నిర్మించాల్సి ఉంది. వీటన్నింటిని ప్రభుత్వం తూచతప్పకుండా చేస్తే ఫలితాలు మరింత మెరుగ్గా ఉండే అవకాశం ఉంది.

# రాష్ట్రంలో క్రీడలకు పెద్దపీట లిఒలింపిక్స్ పథకాలే లక్ష్యంగా సిఎం రేవంత్ రెడ్డి కృషి

**- రాష్ట్రంలో క్రీడలకు పెద్దపీట..లిఒలింపిక్స్ పథకాలే లక్ష్యంగా సిఎం రేవంత్ రెడ్డి కృషి..**
**౨-ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి**








**మేడ్చల్ జిల్లా** రాష్ట్రంలో క్రీడల అభివ ృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం క ృషి చేస్తుందని ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు.సీఎం రేవంత్ రెడ్డి సారధ్యంలో నడుస్తున్న ప్రజా పాలనలో క్రీడల అభివ ృద్ధితో పాటు క్రీడాకారులకు కావాల్సిన ప్రోత్సాహాన్ని కూడా అందిస్తుందన్నట్టుగా చెప్పారు.ఇండియన్ నేవీ డే సెలబ్రేషన్స్ లో భాగంగా ఎస్ ఎస్ ఎస్ యువసేన ఆధ్వర్యంలో నాచారం సిడిఎస్ బిల్డింగ్ లో 5వ కబడ్డీ పోటీలను పరమేశ్వర్ రెడ్డి ప్రారంభించి మాట్లాడారు.రాష్ట్రంలోని యువ క్రీడాకారులకు సీఎం రేవంత్ రెడ్డి కావాల్సిన ప్రోత్సాహం అందిస్తూ కావాల్సిన విధంగా తీర్చి దిద్దుతున్నారన్నారు.కార్యక్రమంలో నాచారం డివిజన్ అధ్యక్షుడు బండారి శ్రీకాంత్ గౌడ్ ,క ృషా?రెడ్డి , ప్రకాష్ రెడ్డి ,హెచ్ఆర్ మోహన్ ,రామ్ రెడ్డి, నందికొండ కొండ శ్రీనివాస్ రెడ్డి గారు,సెంట్ జాన్స్ స్కూల్ ప్రిన్సిపాల్ రామ్ రెడ్డి ,ఇందిర స్కూల్ ప్రిన్సిపాల్ అన్వర్ ,రమణ రెడ్డి,నర్సింగ్ రావు, స్వామి,రమేష్ గౌడ్, వీ రాజు, రాజు రెడ్డి, నూతల కంటి రాజు, మహేష్ యాదవ్, క ృష? యాదవ్, శ్రీనివాస్ రెడ్డి , నెమలి కొండ సునీల్ రెడ్డి, మహమ్మద్ అజీమ్, శ్రీమంత్ గౌడ్, గొల్లం నరేష్, జి రాకేష్, జి క్రాంతి కుమార్, సిహెచ్ నరేష్, రాజశేఖర్, సాహిద్, షరీఫుద్దిన్, ప్రవీణ్ గౌడ్, మధు గౌడ్, నర్సింగ్ రావు, టోనీ ఫ్రాన్సిస్, రేవంత్, ఉమా, చందు పాల్గొన్నారు.

## నేడు ఈ ప్రాంతాల్లో కరెంట్ కు అంతరాయం

**కీసర మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/**
మేడ్చల్ జిల్లా కీసర మండలం ఫీడర్ నిర్వహణ, పి ఎం ఐ పనులు, కింది ఫీడర్లపై విద్యుత్ సరఫరా ఉండదు. 1) రాంపల్లి సబ్‌స్టేషన్ నుండి రాత్రి 10:30 నుండి ఉదయం 11:00 వరకు 11కేవీ ఆర్ టి సి కాలనీ ఫీడర్, లోని ప్రాంతాలు ఆర్ టి సి కాలనీ, కృష్ణ రెడ్డి నగర్, ఎల్మోట్ కాలనీ, శ్రీనివాస్ నగర్ కాలనీ, రిక్వెల్ ఫోర్డ్ స్కూల్. పి ఎన్ ఆర్ కాలనీ, మధుర నగర్, ఓ యు కాలనీ, హెవెన్ డౌన్, టి పి ఎస్ పుష్ప, ప్రజాసాయి గార్డెన్. 2) రాంపల్లి నుండి సాయంత్రం 04:00 నుండి సాయంత్రం 04:30 వరకు 11కేవీ ఆర్ ఎల్ నాగర్ ఫీడర్, లోని ప్రాంతాలు: ఆర్ ఎల్ నగర్, ప్రగతి నగర్, శేషాద్రి నగర్, శ్రీదేవి నగర్, పోచమ్మ ఆలయం, గణేష్ నగర్, ఓయు కాలనీ, సూర్య నగర్, లయన్స్ క్లబ్ హాస్పిటల్, భరత్ నగర్, 3) కీసర సబ్ స్టేషన్ నుండి మధ్యాహ్నం 01:00 నుండి మధ్యాహ్నం 02:00 వరకు 11కేవీ చీర్యాల్ లక్ష్మీ ఫీడర్లోని ప్రాంతాలు: కుందన్‌పల్లి గ్రామం, వర్ధన పాఠశాల, వికలాంగుల కాలనీ, గోడుమకుంట గ్రామం, ఏ జి ఎల్ సేవలు. 4) రాంపల్లి సబ్ స్టేషన్ నుండి మధ్యాహ్నం 03:00 నుండి మధ్యాహ్నం 03:30 వరకు 11కేవీ శ్రీ నగర్ ఫీడర్లోని ప్రాంతాలు: : రాంపల్లి ఇండస్ట్రియల్ ఏరియా, హెచ్ టి సర్వీసెస్ లలో అంతరాయం కలుగుతుంది అని సంబంధిత అధికారులు తెలిపారు.



## నాగారం సర్కిల్ ఈ ప్రాంతంలో కరెంట్ కు అంతరాయం

**కీసర మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/**
మేడ్చల్ జిల్లా నాగారం సర్కిల్ శనివారం నాడు రాంపల్లి %ౠ% రోడ్లు, నాగరం నుండి రాంపల్లి వరకు 11 కేవీ ఫీడర్ల రోడ్డు విస్తరణ పనులపై విద్యుత్తు సరఫరా నిలిపివేయబడుతుందని ఈ క్రింది ప్రాంతాల్లో కరెంట్ సరఫరా నిలిపివేయడం జరుగుతుంది అని ఒక ప్రకటన లో అధికారులు తెలిపారు.1. 33/11కేవీ నాగరం సబ్-స్టేషన్ నుండి ఉదయం 11:00 గంటల నుండి మధ్యాహ్నం 2:00 గంటల వరకు 11 కేవీ సాయి బాబా టెంపుల్ ఫీడర్ పై. ఈ ప్రాంతాల్లో :- సాయిబాబా కాలనీ, తూర్పు గాంధీ నగర్, ప్రశాంత్ నగర్, సాయి ధరణి కాలనీ, రాజ్ సుఖ్ నగర్, సాయి మహిమా కాలనీ, నేతాజీ నగర్, హనుమకొండ కాలనీ, తూర్పు హనుమాన్ నగర్, అన్నపూర్ణ కాలనీ మరియు గౌరీ ఎన్క్లేవ్. 2. 11 కేవీ సత్య నారాయణ కాలనీ ఫీడర్ పై 33/కేవీ నాగరం సబ్-స్టేషన్ నుండి ఉదయం 10:00 గంటల నుండి మధ్యాహ్నం 12:00 గంటల వరకు సరఫర మరియు ప్రభావిత ప్రాంతాలు:- సాయి శ్రీజ ఎన్క్లేవ్, మాదిరెడ్డి మల్లా రెడ్డి కాలనీ, తూర్పు గాంధీ నగర్, పశ్చిమ గాంధీ నగర్, రవీంద్ర నగర్, గోపీ కృష్ణ కాలనీ, సాయి సంజీవ నగర్, సాయి దుర్గా నగర్, అరవింద్ నగర్, మణి ఎన్క్లేవ్,ఎస్ ఎల్ ఎన్ కాలనీ, తివారి ఎన్క్లేవ్, జి ఎస్ ఆర్ గార్డెన్ మరియు హనుమాన్ నగర్ కాలనీ లలో కరెంట్ కు అంతరాయం ఏర్పడుతుంది అని సంబంధిత అధికారులు తెలిపారు.



# ప్రభాకర్ రావు కస్టడీ పొడిగింపు సుప్రీం ఆదేశం



**న్యూఢిల్లీ, డిసెంబర్ 19:** తెలంగాణలో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ కేసులో కీలక నిందితుడు, ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్ రావు కస్టోడియల్ విచారణ గడువును మరో వారం రోజుల పాటు పొడిగించింది సుప్రీం కోర్టు. డిసెంబర్ 25 వరకు కస్టోడియల్ విచారణ చేసేందుకు సుప్రీంకోర్టు అనుమతి ఇచ్చింది. కాగా.. (గురువారం) ప్రభాకర్ రావు వారం రోజుల కస్టోడియల్ విచారణ పూర్తి అయిన విషయం తెలిసిందే. అయితే ట్యాపింగ్ కేసులో మరికొన్ని రోజులు విచారణ చేయాలని సుప్రీంకోర్టును సిట్ కోరింది. వారం రోజుల కస్టోడియల్ విచారణ రిపోర్ట్‌ను ఉన్నత న్యాయస్థానానికి సిట్ అందజేసింది.దీంతో ప్రభాకర్ రావు కస్టోడియల్ విచారణను వారం రోజుల పాటు పొడిగింపుకు సుప్రీం కోర్టు అనుమతి ఇచ్చింది. డిసెంబర్ 26న పోలీస్ కస్టడీ నుంచి ప్రభాకర్ రావును విడుదల చేయాలని.. తదుపరి విచారణ వరకు ఎలాంటి వ్యతిరేక చర్యలు తీసుకోవద్దని స్పష్టం చేసింది. పోలీసుల దర్యాప్తుకు సహకరించాలని ప్రభాకర్ రావును సుప్రీంకోర్టు ఆదేశించింది. అంతేకాకుండా ఇంటి నుంచి ఆహారం తెచ్చుకునేందుకు, అవసరమైన మందులు తీసుకునేందుకు ప్రభాకర్ రావుకు సుప్రీం కోర్టు అనుమతి ఇచ్చింది.కాగా.. కొత్త సిట్ ఏర్పాటుతో ట్యాపింగ్ కేసు మరింత వేగవంతంగా విచారణ జరిగే అవకాశం ఉంది. హైదరాబాద్ సీపీ సజ్జనార్ నేతృత్వంలో సిట్ విచారణ కొనసాగనుంది. కొత్తగా ఏర్పాటు చేసిన సిట్‌లో 9 మంది అధికారులు ఉన్నారు. సీపీ సజ్జనార్‌తో పాటు రామగుండం సీపీ అంబరి కిషోర్ జా కూడా సిట్‌లో ఉన్నారు. గతంలో వెస్ట్ జోన్ డీసీపీగా ఉన్న సమయంలో ఫోన్ ట్యాపింగ్ కేసులో సిద్ధిపేట సీపీ విజయ్ కుమార్ కీలకంగా వ్యవహరించిన విషయం తెలిసిందే. మాదాపూర్ డీసీపీ రితి రాజ్, మహేశ్వరం డీసీపీ నారాయణ రెడ్డితో పాటు రవీందర్, వెంకట గిరి, కేఎస్ రావు, శ్రీధర్, నాగేందర్ రావుతో కొత్త సిట్ ఏర్పాటు అయ్యింది.

# సంక్షేమం పక్కనపెట్టి ఫుట్‌బాల్‌పై రూ.10 కోట్లు ఖర్చు



**భద్రాద్రి కొత్తగూడెం, డిసెంబర్ 19:** ఆదివాసులు, గిరిజనులపై సీఎం రేవంత్ రెడ్డి , మంత్రి సీతక్క శ్వేతపత్రం విడుదల చేయాలని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. శుక్రవారం నాడు మీడియాతో మాట్లాడుతూ.. రేవంత్ పాలనలో ఆదివాసులు, గిరిజనులకు ఏం చేశారో వెల్లడించాలన్నారు. సింగరేణి పుట్టినిల్లు ఇల్లందులో కొత్త బొగ్గు బావులు మొదలు పెట్టాలని అన్నారు. సింగరేణి కార్మికులు సంక్షేమం కోసం కాకుండా సీఎం రేవంత్ ఫుట్ బాల్ కోసం పది కోట్లు ఖర్చు చేశారని ఆరోపించారు. ముగ్గురు మంత్రులు ఉన్న జిల్లాలో కొత్తగూడెంకు ప్రాధాన్యం లేదని విమర్శించారు. ఒక మంత్రి కొత్తగూడెంను దత్తత తీసుకోవాలని.. కొత్తగూడెం ప్రభుత్వ ఆసుపత్రిలో సౌకర్యాలు పెంచాలన్నారు.మణుగూరు ఓసీ 2 ప్రైవేటీకరణ అడ్డుకుంటామని స్పష్టం చేశారు. సీతారామ ప్రాజెక్టు నీళ్లు భద్రాద్రి జిల్లాలో పొలాలకు అందించాలని డిమాండ్ చేశారు. ఆంధ్రాలో విలీనమైన ఎటపాక పురుషోత్తమ పట్నం, గుండాల, పిచుకులపాడు, కన్నాయిగూడెం గ్రామాలను భద్రాచలంలో కలపాలన్నారు. పరిపాలన సౌలభ్యం కోసం ఐదు గ్రామాలను భద్రాచలంలో కలపాలని ఏపీ సీఎం చంద్రబాబుకు కవిత విజ్ఞప్తి చేశారు. అలాగే అశ్వరావుపేట పెద్దవాగు ప్రాజెక్ట్ ఆధునీకరణ పనులు పూర్తి చేయాలని రెండు రాష్ట్ర ప్రభుత్వాలకు వినతి చేశారు. ప్రసాద్ స్కీంలో భద్రాచలం రామాలయానికి రెండు వందల కోట్లు నిధులు కేటాయించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీకి నిధులు ఎందుకు విడుదల చేయలేదని ప్రశ్నించారు. కొత్తగూడెంలో ఇండస్ట్రియల్ కారిడార్ ఏర్పాటులో గత ప్రభుత్వం, ఈ ప్రభుత్వం నిర్లక్ష్యం చేశాయని విమర్శించారు. కొత్తగూడెం బైపాస్ రోడ్డు త్వరగా పూర్తి చేయాలన్నారు. ఆదివాసులు, గిరిజనులకు రిజర్వేషన్లు ఉన్నాయని వారిని నిర్లక్ష్యం చేయొద్దన్నారు. సింగరేణి నిర్వాసిత గ్రామాల ప్రజలకు న్యాయం చేయాలని కవిత డిమాండ్ చేశారు.

# కాంగ్రెస్ సీనియర్ నాయకుడు చిన్నారెడ్డిపై ఎమ్మెల్యే సంచలన వ్యాఖ్యలు



**వనపర్తి :** పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ నాయకుల మధ్య ఆరోపణలు సంచలనంగా మారుతున్నాయి. పార్టీలో సీనియర్ నాయకుడు, మాజీ మంత్రి చిన్నారెడ్డి పై కాంగ్రెస్ వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి తీవ్ర వ్యాఖ్యలు చేశారు. చిన్నారెడ్డి వెన్నుపోటు రాజకీయాల వల్లే జిల్లాలో పార్టీకి నష్టం జరిగిందని శుక్రవారం మీడియా సమావేశంలో ఆరోపించారు.చిన్నారెడ్డితో పాట మరికొందరి నాయకులపై ఏఐసీసీ, పీసీసీ , క్రమశిక్షణ సంఘానికి ఫిర్యాదు చేస్తానని వెల్లడించారు. బీఆర్ఎస్ పార్టీకి వచ్చిన 51 గ్రామపంచాయతీ స్థానాలలో 15 నుంచి 20 స్థానాలు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుల వల్లే గెలుచుకుందని పేర్కొన్నారు. ఈ విషయమై ఏఐసీసీ క్రమశిక్షణ కమిటీకి లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేస్తానని వివరించారు.ఎమ్మెల్యే గా తనపై , నాగర్ కర్నూల్ ఎంపీ మల్లు రవిపై కోపం ఉంటే ప్రత్యక్షంగా చూసుకోవాలని పరోక్షంగా చిన్నారెడ్డిని ఉదాహరిస్తూ ఆరోపణలు చేశారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులమని చెప్పుకుంటూ పార్టీకి ద్రోహం చేస్తున్నారని తీవ్రంగా దుయ్యబట్టారు.

# కొల్లాపూర్ రేంజ్ అటవీ పరిధిలో పెద్దపులి జాడలు అప్రమత్తంగా ఉండాలని అధికారుల హెచ్చరిక



**కొల్లాపూర్ :** కొల్లాపూర్ రేంజ్ సోమశిల సెక్షన్ సరిహద్దు గ్రామాలలోని ఎంగం పల్లి తండా గ్రామ పరిధిలో పెద్దపులి సంచారం కలకలం రేపుతుంది. సమాచారం అందిన వెంటనే జిల్లా అటవీ శాఖ ఉన్నతాధికారులు డీఎఫ్‌వో , ఎఫ్‌డీవో ఎఫ్ఆర్‌వో ఆదేశాల మేరకు కొల్లాపూర్ అటవీ శాఖ అధికా రులు రంగంలోకి దిగారు.ఎంగంపల్లి తండా గ్రామ పరిసర ప్రాంతాలు, వ్యవసాయ పొలాలు, అటవీ సరిహద్దు ప్రాంతాల్లో అధికారులు విస్తృతంగా పరిశీలనలు చేపట్టారు. ఈ పరిశీలన సమయంలో పొలాల్లో కనిపించిన పాదముద్రలు, ఇతర ఆనవాళ్లను సాంకేతికంగా పరిశీలించిన అనంతరం అవి పెద్దపులికి చెందిన జాడలేనని అటవీ శాఖ అధికారులు కాశన్న, ముజీబ్ ఘోరి నిర్ధారించారు.ఎంగంపల్లి తండాతో పాటు అటవీ సరిహద్దు గ్రామ సర్పంచ్ గోపి నాయక్ ఆధ్వర్యంలో గ్రామాలలో ప్రజలకు అప్రమత్తంగా ఉండాలని చాటింపు, అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ముఖ్యంగా రాత్రి సమయాల్లో పొలాల వద్ద ఒంటరిగా వెళ్లవద్దని, చిన్న పిల్లలను అటవీ ప్రాంతాల వైపు పంపవద్దని, గొర్లు, పశువులను కాపాడే సమయంలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు.పులి కనిపించినా లేదా అనుమానాస్పద కదలికలు గమనించినా వెంటనే అటవీ శాఖ అధికారులకు సమాచారం అందించాలని కోరారు. ఎవరు కూడా పంట పొలాల్లో ఉచ్చుళ్లు గాని, కరెంట్ గాని పెడితే అటవీ చట్టం 1972 ప్రకారం 10 సంవత్సరాల జైలు శిక్ష ఉంటుం దని తెలిపారు. ప్రజల భద్రతకు ఎలాంటి లోటు లేకుండా చర్యలు తీసుకుంటామని అటవీ శాఖ కొల్లాపూర్ రేంజ్ అధికారి మక్దూం హుస్సేన్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో శశి, నవీన్, చోటేపాషా, నాగమల్లి సిబ్బంది పాల్గొన్నారు.

# ఐబొమ్మ నేరకథాచిత్రమ్‌లో ఎవరీ 'ప్రహ్లాద్ కుమార్' పోలీసులకు అంతుచిక్కని మిస్టరీ!




**హైదరాబాద్:** రాష్ట్రవ్యాప్తంగా సంచలనం రేపిన సినిమా పైరసీ వ్యవహారం కేసులో ఐబొమ్మ నిర్వాహకుడు ఇమంది రవిని హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు మూడోసారి కస్టడీకి తీసుకున్నారు. మూడు కేసుల్లో నాలుగు రోజుల చొప్పున 12 రోజుల పాటు విచారించేందుకు నాంపల్లి కోర్టు అనుమతించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలోనే చంచల్‌గూడ జైలులో ఉన్న రవిని గురువారం మధ్యాహ్నం సైబర్ క్రైమ్ పోలీసులు తమ కస్టడీకి తీసుకున్నారు. తొలి రోజు విచారణలో ప్రసాద్, ప్రహ్లాద్ అనే ఇద్దరి పేర్లు కీలకంగా మారాయి. ఏపీలోని విశాఖపట్నంనకు చెందిన ప్రసాద్ అనే వ్యక్తి రవికి పదో తరగతి స్నేహితుడని తేలింది. ఇటీవల ప్రసాద్‌ను విచారించిన పోలీసులు అతడు చెప్పిన వాంగ్మూలాన్ని నమోదు చేశారు.ఆ విషయంలో ఇంకా వీడని మిస్టరీ : సినిమాల అక్రమ పైరసీ వ్యవహారం కేసులో ఇమంది రవి గురించి పలు విషయాలు వెలుగులోకి వచ్చినప్పటికీ, ప్రహ్లాద్ కుమార్ గురించి మాత్రం ఇంకా ఆచూకీ చిక్కలేదు. తొలిసారి పోలీసు కస్టడీలో రవిని ప్రశ్నించినప్పుడు అమీర్‌పేటలో కోచింగ్ తీసుకునే సమయంలో పరిచయం అయ్యాడని చెప్పాడు. రెండోసారి విచారణలో ఆయన ఎవరో తెలియదని తెలిపాడు. ప్రహ్లాద్ పేరుతోనే ఐబొమ్మ రవి ఆధార్, పాన్‌కార్డు, డ్రైవింగ్ లైసెన్సుతో పాటు కరీబియన్ దీవుల్లోని సెయింట్ కిట్స్ అండ్ నేవిస్ దేశ పౌరసత్వాన్ని తీసుకున్నట్లుగా తెలుస్తోంది. సినిమా పైరసీ వెబ్?సైట్? ఐబొమ్మను అతడి పేరుతోనే రిజిస్టర్ చేయించాడు.విచారణలో పలు ఆసక్తికర విషయాలు వెలుగులోకి : ఇమంది రవిని పోలీసులు ఇప్పటికే పలుమార్లు కస్టడీలోకి తీసుకుని విచారించారు. ఈ సందర్భంగా పలు ఆశ్చర్యకరమైన విషయాలు వెలుగులోకి వచ్చాయి. గత విచారణల్లో తాను చూపిస్తున్న సినిమా అవ్వడం కారణంగా ఐ-బొమ్మ అని పెట్టినట్లు తెలిపాడు. బొమ్మను ఇంటర్నెట్‌లో చూపిస్తున్నందుకే ఐబొమ్మ అని పేరు పెట్టానని పోలీసుల విచారణలో పేర్కొన్నాడు. మరో వెబ్?సైట్ బప్పంకు ఐబొమ్మకు సుప్రీమ్ అనే అర్థం వచ్చేలా పెట్టినట్లుగా విచారణలో తెలిసింది.తాను అప్‌లోడ్ చేసిన సినిమాలన్నీ దాదాపు టెలిగ్రామ్ నుంచి తీసుకున్నవేనని పోలీసుల విచారణలో ఇమంది రవి స్పష్టం చేశాడు. మరికొన్ని సినిమాలు బయటి వ్యక్తుల నుంచి కొనుగోలు చేసినట్లుగా చెప్పాడు. మరో వెబ్‌సైట్‌కు బలపం పేరు పెట్టాలని అనుకున్నానని, అది డొమైన్‌లో సాంకేతిక సమస్యతో 'ఎల్' అక్షరం తీసి బప్పంగా మార్చినట్లు చెప్పాడు. కేసు తీవ్రతను దృష్టిలో పెట్టుకుని పోలీసులు నిందితుడి నుంచి కీలక వివరాలు సేకరిస్తున్నారు. రవి నివాసంలో స్వాధీనం చేసుకున్న హార్డ్ డిస్క్‌లు, కంప్యూటర్లు, బ్యాంకు అకౌంట్ల వివరాలను అతని ఎదురుగా ఉంచి పోలీసులు గతంలో ప్రశ్నించినట్లుగా తెలిసింది.అసలేంటీ ఐబొమ్మ కేసు : కొత్తగా విడుదలైన సినిమాలు, వెబ్?సిరీస్?లను అక్రమంగా పైరసీ చేసి, ఐబొమ్మ వెబ్?సైట్?లో పెట్టారనేది ప్రధాన ఆరోపణ. దీనివల్ల సినీ రంగానికి తీవ్ర నష్టం వాటిల్లిందని చలనచిత్ర రంగ ప్రముఖులు ఇచ్చిన ఫిర్యాదుమేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేపట్టారు. ఈ క్రమంలోనే ఏపీలోని విశాఖపట్నానికి చెందిన రవిని అరెస్టు చేశారు. అతడి నుంచి పలు హార్డ్?డిస్క్?లు సహా, ల్యాప్?టాప్?లను స్వాధీనం చేసుకున్నారు. 21 వేల సినిమాలు ఇమంది రవి హార్డ్ డిస్క్‌లో ఉన్నట్లుగా సీపీ సజ్జనార్ కొద్ది రోజుల క్రితం? వెల్లడించారు. 1972లో విడుదలైన గాడ్‌ఫాదర్ నుంచి మొన్న వచ్చిన ఓజీ సినిమా వరకు అందులో ఉన్నాయని చెప్పారు. రూ.20 కోట్లు పైరసీ ద్వారా సంపాదించాడని ఓ ప్రెస్?మీట్?లో పోలీసులు తెలిపిన విషయం విదితమే. ఈ కేసులో పురోగతి సాధించేందుకు ఇమంది రవిని పోలీసులు కస్టడీలోకి తీసుకుని పలు అంశాలపై ప్రశ్నిస్తున్నారు. విచారణలో మరిన్ని విషయాలు తెలియాల్సి ఉంది.

# ఐటీ ఉద్యోగులే టార్గెట్‌గా గంజాయి సరఫరా చెక్ పెట్టిన పోలీసులు



**హైదరాబాద్, డిసెంబర్ 19:** రాష్ట్రంలో గంజాయి సరఫరాను అడ్డుకునేందుకు పోలీసులు అనేక రకాలుగా చర్యలు తీసుకుంటున్నారు. గంజాయిని అమ్ముతున్నా, కొనుగోలు చేసినా కఠిన చర్యలు తప్పవని హెచ్చరికలు జారీ చేస్తున్నారు. అయినప్పటికీ ఎక్కడో చోట గంజాయి సరఫరా జరుగుతూ పట్టుబడటం పోలీసులకు సవాల్‌గా మారింది. తాజాగా రాయదుర్గం పోలీస్‌స్టేషన్‌లో భారీగా గంజాయిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఐటీ ఉద్యోగులే టార్గెట్‌గా గంజాయి సరఫరా చేస్తున్నట్లు పోలీసులు గుర్తించారు.పక్కా సమాచారంతో రంగంలోకి దిగిన మాదాపూర్ ఎస్వోటీ పోలీసులు.. గంజాయి సరఫరా చేస్తున్న సోహెల్ అనే వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు. నిందితుని వద్ద నుంచి 17 కేజీల గంజాయి, 2 గ్రాముల ఎండీఎంఏ డ్రగ్‌ను స్వాధీనం చేసుకున్నారు. మహారాష్ట్రలోని నాందేడ్ నుంచి గంజాయి తెచ్చి ఐటీ ఉద్యోగులకు నిందితుడు సోహెల్ సరఫరా చేస్తున్నట్లు పోలీసుల విచారణలో బయటపడింది. సోహెల్‌తో పాటు గంజాయి వినియోగించిన ఐదు మంది కన్స్యూమర్లను తీసుకున్నారు. కేసు నమోదు చేసిన రాయదుర్గం పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

# మంత్రి పదవిపై కోమటి రెడ్డి రాజగోపాల్ రెడ్డి కీలక వ్యాఖ్యలు ఇన్నాళ్లు ఆగాను కచ్చితంగా వచ్చి తీరుతుంది



**హైదరాబాద్:** తెలంగాణ రాజకీయాల్లో ఇప్పుడు అందరి కళ్లూ ఆ రెండు ఖాళీ మంత్రి పదవుల పైనే ఉన్నాయి. ముఖ్యంగా మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి చేసిన తాజా వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో పెద్ద చర్చకు దారితీశాయి. తన పట్ల అదృష్టం తలుపు తడితే త్వరలోనే మంత్రి పదవి వస్తుందని.. అప్పటి వరకు వేచి చూస్తానని ఆయన అనడం వెనుక అధిష్ఠానం నుండి ఏదైనా గ్రీన్ సిగ్నల్ వచ్చిందా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.రేవంత్ రెడ్డి ప్రభుత్వం కొలువుదీరినప్పటి నుండి ఇప్పటి వరకు రెండు సార్లు మంత్రి వర్గ విస్తరణ జరిగింది. రాజ్యాంగ నిబంధనల ప్రకారం తెలంగాణ అసెంబ్లీ బలాన్ని బట్టి గరిష్ఠంగా 18 మంది మంత్రులు ఉండవచ్చు. మొదట సీఎంతో పాటు.. 11 మంది మంత్రులు ప్రమాణ స్వీకారం చేశారు. దీంతో మొత్తం సంఖ్య 12 కి చేరింది. తర్వాత సామాజిక సమీకరణాలను బ్యాలెన్స్ చేస్తూ ముగ్గురు కొత్త మంత్రులను కేబినెట్‌లోకి తీసుకున్నారు. అందులో.. గడ్డం వివేక్ వెంకటస్వామి, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, వాకిటి శ్రీహరికి మంత్రి పదవులు దక్కాయి.ఆ తర్వాత మాజీ క్రికెటర్ మహమ్మద్ అజారుద్దీన్ ను మంత్రిగా నియమించడంతో మంత్రివర్గ సంఖ్య 16 కి పెరిగింది. ప్రస్తుతం కేబినెట్‌లో ఇంకా రెండు ఖాళీలు ఉన్నాయి. ఈ రెండు స్థానాల కోసం కాంగ్రెస్ పార్టీలో భారీ స్థాయిలో పోటీ నెలకొంది. రాజగోపాల్ రెడ్డి మొదటి నుంచీ ఈ పదవిపై ఆశలు పెట్టుకున్నారు. ఒకే కుటుంబం నుండి ఇద్దరు మంత్రులు ఉండకూడదనే వాదనను రాజగోపాల్ రెడ్డి తిప్పికొడుతున్నారు. క్రికెట్‌లో ఇర్ఫాన్ పఠాన్, యూసుఫ్ పఠాన్ ఇద్దరూ దేశం కోసం ఆడలేదా అని ప్రశ్నిస్తూ.. తన సోదరుడు కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి మంత్రిగా ఉన్నా తనకు పదవి ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు.పార్టీలో చేరే సమయంలో ఇచ్చిన మాట ప్రకారం తనకు మంత్రి పదవి ఇవ్వాలని ఆయన అధిష్ఠానాన్ని కోరుతున్నారు. అయితే సామాజిక సమీకరణాలు, జిల్లాల వారీ ప్రాతినిధ్యం దృష్ట్యా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆ రెండు స్థానాలను ఎవరితో భర్తీ చేస్తారనేది సస్పెన్స్‌గా మారింది. తెలంగాణ కేబినెట్‌లో ఇంకా మైనార్టీ వర్గానికి సరైన ప్రాతినిధ్యం కల్పించాలనే డిమాండ్ ఉంది. అలాగే హైదరాబాద్, ఆదిలాబాద్, నిజామాబాద్ వంటి జిల్లాల నుండి మంత్రులు లేరు.ముదిరాజ్ సామాజిక వర్గం నుండి వాకిటి శ్రీహరిని, మాల మరియు మాదిగ వర్గాల నుండి వివేక్, లక్ష్మణ్‌లను తీసుకోవడం ద్వారా ప్రభుత్వం అట్టడుగు వర్గాలకు ప్రాధాన్యత ఇచ్చింది. మిగిలిన రెండు స్థానాల్లో ఒకటి రెడ్డి సామాజిక వర్గానికి ఇస్తే.. మరొకటి మైనార్టీ లేదా మహిళా కోటాలో వెళ్లే అవకాశం కనిపిస్తోంది. రాజగోపాల్ రెడ్డి ధీమాను చూస్తుంటే.. తదుపరి విస్తరణలో ఖాయమనే ప్రచారం జరుగుతోంది. కానీ కాంగ్రెస్ రాజకీయాల్లో ఎప్పుడు ఏం జరుగుతుందో ఊహించడం కష్టమే మరి.

# డిజిటల్ అరెస్ట్ పేరుతో భారీ మోసానికి సైబర్ నేరగాళ్ల పన్నాగం



**నల్లగొండ సిటీ, డిసెంబర్ 19 :** డిజిటల్ అరెస్ట్ అంటూ బెదిరింపులకు గురిచేస్తూ రూ.18 లక్షలు తమ అకౌంట్‌కి ట్రాన్స్‌ఫర్ చేయాలి, లేదంటే మిమ్మల్ని అరెస్ట్ చేస్తామని భయభ్రాంతులకు గురిచేసిన కేసును నలగొండ జిల్లా సైబర్ క్రైమ్ పోలీసులు వెంటనే స్పందించి బాధితుడి వద్ద నుండి నగదు బదిలీ కాకుండా కాపాడడం జరిగింది. నల్లగొండ పట్టణానికి చెందిన రిటైర్డ్ టీచర్ పుచ్చకాయల దేవేందర్ రెడ్డి పేరుతో సైబర్ నేరగాళ్లు కొత్త సిమ్ తీసుకుని అతనికి ఫోన్ కాల్ చేశారు. బెంగళూరులో అసాంఘిక కార్యకలాపాలు చేస్తున్నట్లు తప్పుడు ఆరోపణలు చేస్తూ అరెస్ట్ చేస్తున్నట్లు బెదిరించారు. అరెస్ట్ కాకుండా ఉండాలంటే తామిచ్చే అకౌంట్ నంబర్‌కు వెంటనే రూ.18 లక్షలు డిపాజిట్ చేయాలని డిమాండ్ చేశారు. వారి బెదిరింపులకు భయపడి బాధితుడు ప్రకాశం బజార్‌లోని ఎస్‌బీఐ బ్యాంక్‌కి వెళ్లి రూ.18 లక్షలు డిపాజిట్ చేయాలని మేనేజర్‌ను కోరాడు.దీంతో అనుమానం వచ్చిన మేనేజర్ వెంటనే సైబర్ క్రైమ్ పోలీసులకు సమాచారం ఇచ్చాడు. తక్షణమే సైబర్ క్రైమ్ డీఎస్పీ లక్ష్మీనారాయణ, ఎస్ఐ విష్ణుకు మార్, సిబ్బంది అక్కడికి చేరుకుని దేవేందర్ రెడ్డిని విచారించగా జరిగిన సంఘటన తెలపగా అతడి కి వచ్చిన ఫోన్ కాల్ లిస్ట్‌ను పరిశీలించి సైబర్ నేరగాళ్లకు తిరిగి కాల్ చేసి ప్రశ్నించగా వారు తడప డుతూ ఫోన్ స్విచ్ ఆఫ్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా సైబర్ క్రైమ్ డీఎస్పీ మాట్లాడుతూ.

# ఆ ఐసిస్ ఉగ్రవాది ఆరుసార్లు హైదరాబాద్ వచ్చారు



**హైదరాబాద్:** ఆస్ట్రేలియా బాండీ బీచ్?లో కాల్పులకు తెగబడి పోలీసుల చేతుల్లో హతమైన ఇస్లామిక్ స్టేట్ ఆఫ్ ఇరాక్ అండ్ సిరియా ఉగ్రవాది సాజిద్ అక్రమ్‌కు హైదరాబాద్‌తో సంబంధాలున్న సంగతి తెలిసిందే. అతను హైదరాబాద్ నగరంలోనే బీకామ్ వరకూ చదివారని తెలంగాణ డీజీపీ శివధర్ రెడ్డితెలిపారు. సాజిద్ అక్రమ్ 27 సంవత్సరాల కాలంలో ఆరుసార్లు మాత్రమే భారతదేశానికి వచ్చాడని వెల్లడించారు. 1998లో అక్రమ్ ఉపాధి కోసం ఆస్ట్రేలియా వెళ్లాడని.. ఆ తర్వాత అదే సంవత్సవరం యురోపియన్ కు చెందిన యువతి వెనెరా గ్రోసోని వివాహం చేసుకున్నాడని తెలిపారు.పెళ్లి అయిన అదే ఏడాది మ్నొదటిసారిగా భార్యతో కలిసి హైదరాబాద్ వచ్చాడని చెప్పారు. 2004లో ఓసారి, 2009 ఫిబ్రవరిలో మరోసారి నగరానికి వచ్చాడని డీజీపీ వెల్లడించారు. 2011 జూబ్లీ ప్రాపర్టీ సెటిల్మెంట్ ఇంకోసారి వచ్చాడని, 2016 మరోసారి ప్రాపర్టీ సెటిల్మెంట్ కోసం ఇక్కడికి వచ్చాడని చెప్పుకొచ్చారు. 2022 తల్లి, సోదరిని చూడటం కోసం నగరానికి డీజీపీ శివధర్ రెడ్డి చెప్పారు. కాగా, ఇస్లామిక్ స్టేట్ ఆఫ్ ఇరాక్ అండ్ సిరియాతో సంబంధం ఉన్న తండ్రీకొడుకులు సాజిద్ అక్రమ్, నవీద్ అక్రమ్.. యూదులంతా బాండీ బీచ్?లో హునెక్కా పండుగ చేసుకుంటుండగా కాల్పులకు తెగబడ్డారు.ఈ కాల్పుల్లో 16 మంది మృతిచెందగా.. 36 మంది గాయపడ్డారు. పోలీసుల కాల్పుల్లో సాజిద్ అక్రమ్ అక్కడికక్కడే మృతిచెందగా.. అతని కుమారుడు నవీద్ ఆస్పత్రిలో చికిత్స పొందుతుండగా పోలీసులు అరెస్టు చేశారు. మరోవైపు నవీద్‌పై న్యూ సౌత్‌వేల్స్ పరిధిలోని బాండీ బీచ్ పోలీసులు మొత్తం 59 నేరాలకు పాల్పడినట్టు అభియోగాలు నమోదు చేశారు. వాటిలో 15 హత్యలు, ఓ ఉగ్రవాద చర్యకు సంబంధించిన కేసులు ఉన్నాయి.

# తిరుమల పరకామణి లెక్కింపుపై హైకోర్టు ఆదేశాలివే



**అమరావతి , డిసెంబర్ 19:** తిరుమల పరకామణి విషయంలో ఏపీ హైకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. కానుల లెక్కింపు ప్రక్రియను సమూలంగా ప్రక్షాళించాలని ధర్మాసనం ఆదేశించింది. పరకామణిలో చోరీకి సంబంధించి (శుక్రవారం) హైకోర్టులో విచారణ జరిగింది. ఈ విచారణ సందర్భంగా టీటీడీకి హైకోర్టు ముఖ్య సూచనలు చేసింది. దొంగతనాలను అరికట్టేందుకు రెండు దశలలో సంస్కరణలు చేపట్టాలని సూచించింది. కానుకల లెక్కింపులో మానవ ప్రమేయాన్ని తగ్గించి ఆర్టిఫిషయల్ ఇంటెలిజెన్స్ (ఏఐ), అత్యాధునిక యంత్రాలను వినియోగించాలని టీటీడీకి స్పష్టీకరించింది.ఇందుకోసం తక్షణ, శాశ్వత ప్రణాళికలు రూపొందించాలని టీటీడీకి ఆదేశించింది. హుండీ సీలింగ్, రవాణా, లెక్కింపు విషయంలో తక్షణం చేపట్టాల్సిన భద్రతా చర్యలపై రెండు వారాల్లో నివేదిక సమర్పించాలని హైకోర్టు ఆదేశాలు జారీ చేయడంతో పాటు ఇరువురు న్యాయవాదులకు సూచించింది. శాశ్వత సంస్కరణలో భాగంగా కానుకలను వర్గీకరించడం, విదేశీ కరెన్సీని గుర్తించేందుకు ఏఐను ఉపయోగించడం, విలువైన లోహాలను వేరు చేసే అత్యాధునిక వ్యవస్థను ఏర్పాటు చేయాలని సూచించింది.దీనిపై ఎనిమిది వారాల్లోపు ముసాయిదా రూపొందించి కోర్టుకు సమర్పించాలని ఆదేశించింది. నిందితుడు రవికుమార్, అతని కుటుంబ సభ్యుల ఆస్తుల , రిజిస్ట్రేషన్ల వివరాలను సీల్డ్ కవర్లో వారంలోపు తమ ముందు ఉంచాలని ఏసీబీని హైకోర్టు ఆదేశించింది. తదుపరి విచారణను డిసెంబర్ 26కు హైకోర్టు ధర్మాసనం వాయిదా వేసింది.

# నంద్యాల విజయ పాల డైరీ వద్ద హై టెన్షన్




**నంద్యాల జిల్లా :** ముత్యాలపాడు గ్రామంలో జరిగిన సొసైటీ ఎన్నికల్లో భూమా విఖ్యాత్ రెడ్డి ఘన విజయం సాధించారు. అయితే, భూమా విఖ్యాత రెడ్డి డెయిరీకి ఉన్న అప్పును చెల్లించాలంటూ డిఫాల్టర్ నోటీసులు ఇచ్చింది వియజ పాల డెయిరీ యాజమాన్యం. దీనిపై వివరణ ఇవ్వడానికి డెయిరీ వద్దకు వచ్చారు విఖ్యాత్ రెడ్డి. కానీ అక్కడ డైరీ యాజమాన్యం కానీ, దానికి బాధ్యత వహించే అధికారులు కానీ ఎవరూ అందుబాటులో లేకపోవడంతో విఖ్యాత్ రెడ్డి ఆయన అనుచరులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.డెయిరీకి తాను వస్తున్న విషయం తెలిసి కూడా యాజమాన్యం ఇంత నిర్లక్ష్యంగా వ్యవహరించడంపై విఖ్యాత్ రెడ్డి కోపంతో ఊగిపోయారు. దీంతో అక్కడ పరిస్థితి ఉద్రిక్తంగా మారిపోయింది. విషయం తెలుసుకున్న పోలీసులు వెంటనే అక్కడికి చేరుకొని డెయిరీ పరిసరాల్లో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంది.

# శబరిమలలో బంగారం చోరీ కేసు - ఈడీకి దర్యాప్తునకు కోర్టు ఆదేశం




**శబరిమల :** శబరిమల బంగారు చోరీ కేసులో కొల్లం విజిలెన్స్ కోర్టు కీలక ఉత్తర్వులు జారీ చేసింది. బంగారు దోపిడీపై దర్యాప్తు చేయడానికి కొల్లం విజిలెన్స్ కోర్టు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ)కి అనుమతి ఇచ్చింది. ఈ కేసుకు సంబంధించిన అన్ని పత్రాలను ఈడీకి అప్పగించాలని కోర్టు ప్రత్యేక దర్యాప్తు బృందం ని ఆదేశించింది. ఇప్పటివరకు నమోదైన రెండు ఎఫ్ఐఆర్ కాపీలు, నిందితులకు సంబంధించిన రిమాండ్ రిపోర్టులు సహా ఇతర కీలక దస్త్రాలను ఈడీకి తక్షణమే ఇవ్వాలని న్యాయస్థానం ఆదేశించింది.ఈ కేసులో ఈడీ త్వరలో మనీలాండరింగ్ నిరోధక చట్టం కింద కేసు నమోదుచేయనుందని తెలిసింది. శబరిమల ఆలయంలోని దేవుడి విగ్రహాల బంగారు తాపడం బరువులో వ్యత్యాసంపై దర్యాప్తు చేపట్టేందుకు కేరళ ప్రభుత్వం సిట్‌ను ఏర్పాటు చేసింది. అందులో భాగంగా సిట్ ఏడుగురిని అరెస్టు చేసింది. అయితే మనీలాండరింగ్ కోణంలో దర్యాప్తు చేపట్టేందుకు అనుమతించాలని కోరుతూ ఈడీ తొలుత కేరళ హైకోర్టును ఆశ్రయించింది. హైకోర్టు సూచన మేరకు కొల్లాం విజిలెన్స్ కోర్టులో పిటిషన్ వేయగా, ఈడీ విజ్ఞప్తిని సిట్ వ్యతిరేకించింది. ఒకేసారి రెండూ కొనసాగడం దర్యాప్తును ప్రభావితం చేస్తాయని అభిప్రాయపడింది. సిట్ వాదనలను తిరస్కరించిన కొల్లాం విజిలెన్స్ కోర్టు, ఈడీ విచారణకు అనుమతిచ్చింది.

# ఈనెల 23న తిరుమలలో వీఐపీ బ్రేక్ దర్శనాలు రద్దు



**తిరుమల :** తిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామివారి ఆలయంలో డిసెంబర్ 30 నుంచి జనవరి 8వ తేదీ వరకు వైకుంఠ ద్వార దర్శనాల సందర్భంగా ఈనెల 23న మంగళవారం కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహిస్తున్నట్లు టీటీడీ అధికారులు వెల్లడించారు.ఈ సందర్భంగా 23వ తేదీన ప్రోటోకాల్ ప్రముఖులకు మినహా వీఐపీ బ్రేక్ దర్శనాలు రద్దు చేయడంతో 22వ తేదీ సిఫార్సు లేఖలు స్వీకరించబడవని స్పష్టం చేశారు. సాధారణంగా సంవత్సరంలో నాలుగుసార్లు ఉగాది, ఆణివార ఆస్థానం, బ్రహ్మోత్సవం, వైకుంఠ ఏకాదశి పర్వదినాల ముందు మంగళవారం కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించడం ఆనవాయితీగా వస్తుందని వివరించారు.ఇందులో భాగంగా ఉదయం 6 నుంచి 10 గంటల వరకు ఆలయ శుద్ధి కార్యక్రమాన్ని అర్చకులు ఆగమోక్తంగా నిర్వహిస్తారని, ఈ కారణంగా అష్టదళ పాద పద్మారాధన సేవను రద్దు చేశామన్నారు.

# సీఆర్ పాటిల్‌తో సీఎం చంద్రబాబు భేటీ కీలక అంశాలపై చర్చ

**ఢిల్లీ, డిసెంబరు19 :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఢిల్లీలో (శుక్రవారం) పర్యటిస్తున్నారు. పలు కార్యక్రమాల్లో సీఎం పాల్గొంటున్నారు. ఈ మేరకు ముఖ్యమంత్రి పర్యటన షెడ్యూల్ బిజీ బిజీగా ఉంది. ఈ నేపథ్యంలోనే కేంద్ర జల శక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్‌తో చంద్రబాబు భేటీ అయ్యారు. ఈ సమావేశంలో ఏపీ నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు పాల్గొన్నారు.ఏపీకి సంబంధించిన పలు ఇరిగేషన్ ప్రాజెక్టులపై చర్చించారు. పోలవరం, బనకచర్ల నిర్మాణంతో సహా కొత్తగా చేపట్టే ప్రాజెక్టులకు కేంద్ర ప్రభుత్వం సహాయం అందించాలని విజ్ఞప్తి చేశారు. ఏపీలో సాగునీటి ప్రాజెక్టులకు కేంద్ర ప్రభుత్వ అనుమతులు, వివిధ పథకాలకు నిధుల విడుదలపై కేంద్రమంత్రి సీఆర్ పాటిల్‌తో చర్చించారు ముఖ్యమంత్రి చంద్రబాబు.
ప్రత్యేకించి విభజన హామీల్లో భాగంగా ఆమోదం పొందిన ప్రాజెక్టులకు తక్షణమే ఆర్థిక సాయం అందించాలని, పెండింగ్ అంశాలపై ఉన్నతస్థాయి సమావేశం నిర్వహించాలని కోరారు. ఏపీకి నీటి భద్రత అత్యంత కీలక అంశమని... రాష్ట్రంలో సాగు, తాగునీటి అవసరాలను దృష్టిలో ఉంచుకుని కేంద్రం సానుకూల నిర్ణయాలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ ప్రాజెక్టులపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయం మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు సీఎం చంద్రబాబు.జల్ జీవన్ మిషన్2025 నుంచి 2026 ఆర్థిక సంవత్సరానికి జల్ జీవన్



మిషన్ అమలు కోసం ఏపీకి అదనంగా రూ.1,000 కోట్లు కేటాయించాలని విన్నవించారు.జల్ జీవన్ మిషన్ కోసం ఏపీ ప్రభుత్వ వాటాగా రూ.524.41 కోట్లు ఖర్చు చేశామని, అలాగే దీనికి సంబంధించిన కేంద్ర వాటా నిధులను కూడా విడుదల చేయాలని సీఎం చంద్రబాబు కోరారు.ప్రధానమంత్రి కృషి సించాయి యోజన పథకం కింద చెరువులు, కాలువల పునరుద్ధరణకు రాష్ట్రం ప్రతిపాదనలు సిద్ధం చేసిందని పాటిల్ దృష్టికి సీఎం తీసుకువచ్చారు.ఈ పథకానికి సంబంధించి కేంద్రం వాటా నిధులు వెంటనే విడుదల చేస్తే గ్రామీణ ప్రాంతాల్లో సాగునీటి సామర్థ్యం గణనీయంగా పెంచుకునేందుకు అవకాశం ఉంటుందని పేర్కొన్నారు.పోలవరం జాతీయ ప్రాజెక్టులో వివిధ పనులకు సంబంధించి పెండింగులో ఉన్న అనుమతులు వెంటనే వచ్చేలా చూడాలని కోరారు. పోలవరం ప్రాజెక్టు పనుల పురోగతిని కేంద్ర మంత్రికి సీఎం చంద్రబాబు వివరించారు.రెండో దశ పనులు పూర్తి చేయడానికి అవసరమైన నిధులపై త్వరలోనే పూర్తి నివేదిక కేంద్రానికి సమర్పిస్తామని చెప్పుకొచ్చారు.వంశధార నది వివాద ట్రిబ్యునల్ :వంశధార నది వివాదానికి సంబంధించి ట్రిబ్యునల్ ఇచ్చిన తీర్పుల అమలు ఇంకా పూర్తిగా జరగడం లేదని ముఖ్యమంత్రి గుర్తు చేశారు. నేరడి బ్యారేజ్ నిర్మాణం శ్రీకాకుళం జిల్లాలోని కరువు ప్రాంతాల నీటి అవసరాలకు అత్యంత అవసరమని తెలిపారు. దీనికి అనుమతులు మంజూరు చేయాలని సూచించారు.ఆంధ్రప్రదేశ్ హక్కులకు భంగం కలగకుండా, ట్రిబ్యునల్ నిర్ణయాల అమలుకు కేంద్రం స్పష్టమైన మార్గదర్శకాలు ఇవ్వాలని కోరారు. ఈ అంశంపై తక్షణమే కేంద్ర జోక్యం చేసుకోవాలని సూచించారు సీఎం చంద్రబాబు.ఆల్మట్టి డ్యామ్ ఎత్తు పెంపు అంశం :ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రయోజనాలకు నష్టం కలిగించేలా కర్నాటక రాష్ట్ర ప్రభుత్వం ఆల్మట్టి డ్యామ్ ఎత్తును పెంచాలని భావిస్తోందని, దీనికి సంబంధించి భూసేకరణకు కూడా సిద్ధమైందని ప్రస్తావించారు.అయితే ఈ వివాదం సుప్రీంకోర్టు పరిధిలో ఉన్నందున కర్నాటక ప్రభుత్వం ఈ విషయంపై ముందుకు వెళ్లకుండా కేంద్ర ప్రభుత్వం నిలువరించాలని సీఆర్ పాటిల్‌ను ముఖ్యమంత్రి చంద్రబాబు కోరారు.

# రాజమండ్రికి లోకేష్ ఆప్యాయంగా పలకరిస్తూ ఫోటోలు దిగిన మంత్రి

**రాజమహేంద్రవరం, డిసెంబర్ 19:** విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ (శుక్రవారం) రాజమండ్రి ఎయిర్ పోర్ట్‌కు చేరుకున్నారు. ఈ సందర్భంగా మంత్రికి ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు ఘనస్వాగతం పలికారు. తన వద్దకు వచ్చిన మంత్రి ఆప్యాయంగా పలకరిస్తూ ఫోటోలు దిగారు. అనంతరం విమానాశ్రయం నుంచి బయలుదేరిన లోకేష్‌కు అడుగడుగునా ఘన స్వాగతం లభించింది. బూరుగుపూడి, గాడాల గ్రామంలో మంత్రికి టీడీపీ నాయకులు, కార్యకర్తలు స్వాగతం పలికారు. రాజమండ్రి క్వారీ మార్కెట్ జంక్షన్ వద్దకు చేరుకున్న లోకేష్‌కు పార్టీ జెండాలు, డప్పులు, బాణా సంచాలతో పెద్ద ఎత్తున తెలుగు దేశం నేతలు, ప్రజలు స్వాగతం పలికారు. ఆపై లాలాచెరువు జంక్షన్‌లో కూడా మంత్రిని ఘన స్వాగతించారు టీడీపీ శ్రేణులు.ఇక జిల్లా పర్యటనలో భాగంగా



పలు అభివృద్ధి పనులను మంత్రి మొదలుపెట్టనున్నారు. రాజమండ్రి ప్రభుత్వ ఆర్ట్స్ కాలేజీలో పలు నూతన భవనాలను లోకేష్ ప్రారంభించనున్నారు. అనంతరం విద్యార్థులతో ముఖాముఖి కార్యక్రమంలో పాల్గొంటారు. ఆపై ఆదికవి నన్నయ్య యూనివర్సిటీలో పలు నూతన భవనాలను ప్రారంభిస్తారుఅనంతరం రాజమండ్రిలోని చెరుకూరి వీర్రాజు సుబ్బలక్ష్మి కన్వెన్షన్ సెంటర్‌లో రాజమండ్రి, రాజానగరం నియోజకవర్గాల ఉత్తమ కార్యకర్తల సమావేశంలో మంత్రి పాల్గొననున్నారు. అలాగే రాజమండ్రి, రాజానగరం నియోజకవర్గాల కార్యకర్తలు, నేతలతో సమన్వయ సమావేశంలో మంత్రి నారా లోకేష్ పాల్గొంటారు.

# తెలంగాణకు ఇచ్చినట్టే మాకు ఇవ్వాలని కేంద్రాన్ని కోరాం

**న్యూఢిల్లీ, డిసెంబర్ 19:** ఢిల్లీలో కేంద్ర జలశక్తి మంత్రి సీఆర్ పాటిల్‌తో సీఎం చంద్రబాబు కీలక భేటీ జరిగిందని ఏపీ నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. శుక్రవారం ఢిల్లీలో మీడియాతో మాట్లాడుతూ.. ఇరిగేషన్ ప్రాజెక్టులపై మంచి చర్చ జరిగిందన్నారు. పోలవరం జాతీయ ప్రాజెక్టుకు కేంద్ర సహకారానికి సీఎం కృతజ్ఞతలు తెలిపారన్నారు. 2011లో జారీ చేసిన పోలవరం స్టాప్ వర్క్ ఆర్డర్‌ను శాశ్వతంగా రద్దు చేయాలని విజ్ఞప్తి చేశామని. స్టాప్ వర్క్ ఆర్డర్ ప్రస్తుతం 2026 నవంబర్ వరకు పొడిగించారని చెప్పారు. పోలవరం రైట్, లెఫ్ట్ మెయిన్ కెనాల్స్ సామర్థ్యాన్ని 17,500 క్యూసెక్కులకు పెంపు, అదనపు వ్యయాన్ని పోలవరం ప్రాజెక్టు ఖర్చులో చేర్చాలని కేంద్రానికి విజ్ఞప్తి చేసినట్లు మంత్రి తెలిపారు.గోదావరి జలాల పంపకాలపై వెంటనే ట్రిబ్యునల్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశామన్నారు. అపెక్స్ కౌన్సిల్ నిర్ణయాన్ని అమలు చేయాలని కేంద్రాన్ని సీఎం కోరారన్నారు. వంశధార ట్రిబ్యునల్ 2021 తీర్పును వెంటనే అమలు చేయాలని విజ్ఞప్తి చేశామన్నారు. వంశధార తీర్పుతో నేరేడు బ్యారేజ్ నిర్మాణానికి అవకాశం ఉంటుందన్నారు. పోలవరం %-




% నల్లమల సాగర్‌కు తక్షణ సాంకేతిక, ఆర్థిక అనుమతులు ఇవ్వాలని కోరామని తెలిపారు. గోదావరిలో వృధాగా సముద్రంలో కలిసిపోతున్న వరద జలాల వినియోగమే లక్ష్యమని స్పష్టం చేశారు. గత 50 ఏళ్లలో 1.53 లక్షల టీఎంసీల నీరు సముద్రంలో కలిసినట్టు వెల్లడించారు. గత 5 ఏళ్లలోనే 20,300 టీఎంసీల నీరు వృధా అయ్యిందని.. ఏటా సగటున 4,000 టీఎంసీల నీరు బంగాళాఖాతంలో కలుస్తోందని చెప్పారు.దిగువ రాష్ట్రంగా వరద నీటిని వినియోగించుకునే హక్కు ఏపీకి ఉందని స్పష్టం చేశారు. తెలంగాణలో చేపట్టిన కాళేశ్వరం , సీతారామ ప్రాజెక్టుకు ఎలా అనుమతులు ఇచ్చారో తమకు అలాగే అనుమతులు ఇవ్వాలని కోరామన్నారు. తెలంగాణ ప్రాజెక్టులకు ఇచ్చిన అనుమతులే ఏపీకి కూడా వర్తించాలని డిమాండ్ చేసినట్లు తెలిపారు. తెలంగాణలో ఉన్న రాజకీయ విభేదాల కారణంగానే తెలంగాణ ప్రభుత్వం కేసులు వేస్తుంది తప్ప వేరే అంశం అంటూ ఏమీ లేదన్నారు. సుప్రీంకోర్టులో తాము కూడా కెవిఎట్ పిటిషన్ దాఖలు చేశామన్నారు. వృథా నీటిని వినియోగించడం జాతీయ ప్రయోజనమని వ్యాఖ్యానించారు. తెలుగు రాష్ట్రాలు రెండూ బాగుండాలన్నదే సీఎం చంద్రబాబు లక్ష్యమని మంత్రి నిమ్మల రామానాయుడు స్పష్టం చేశారు.

# ఆ అవార్డుతో జగన్ కడుపు మంట మరింత పెరిగింది: దేవినేని

**అమరావతి, డిసెంబర్ 19:** శాసనసభకు వెళ్లి ప్రశ్నించలేని జగన్... ఇవాళ లోక్ భవన్ ముందు వచ్చి అబద్ధాలు ఆడుతున్నారని మాజీ మంత్రి దేవినేని ఉమా ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం నాడు మీడియాతో మాట్లాడుతూ.. ఢిల్లీలో వైసీపీ ఎంపీలు చేసే నాటకాలు ఏంటో.. గల్లీలో జగన్ అబద్ధాలు ఏంటో అర్థం కావడం లేదన్నారు. మెడికల్ కాలేజీలు పీపీపీ విధానంలోనే నిర్మిస్తే బాగుంటుందని పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ పేర్కొందని తెలిపారు. వైసీపీ ఎంపీ గురుమూర్తి పీపీపీ విధానానికి అనుకూలంగా సంతకం చేశారని.. వైవీ సుబ్బారెడ్డి, మిగతా వైసీపీ ఎంపీలకు కేంద్ర ప్రభుత్వమే మొట్టి కాయలు పెట్టిందని అన్నారు. పార్లమెంటరీ స్థాయి సంఘం, నీతి ఆయోగ్ , న్యాయస్థానాలు సైతం పీపీపీ విధానం మేలని చెబుతున్నాయని తెలిపారు. పీపీపీ విధానంలో వైద్య కాలేజీలను పూర్తి చేసి వేల మంది పేద విద్యార్థులకు వైద్య విద్య, పేదలకు కార్పొరేట్ వైద్యం అందిస్తామని స్పష్టం చేశారు.ఆరోగ్య శ్రీ, 108,104 వ్యవస్థలు పీపీపీ విధానం ద్వారా నడపలేదా జగన్ అని ప్రశ్నించారు. ఎన్టీఆర్ ఆరోగ్రశ్రీ ద్వారా రూ. 6000 కోట్లు ఖర్చు చేశామని..



ముఖ్యమంత్రి సహాయ నిధి కింద రూ.1000 కోట్లు ఖర్చు చేశామని చెప్పారు. రుషికొండను బోడి గుండు చేసి రూ.463 కోట్లు ఖర్చు చేశారని.. నిన్న ప్రెస్ మీట్‌లో రూ.230 కోట్లు ఖర్చు చేసినట్లు జగన్ అంటున్నారని మండిపడ్డారు. కేంద్ర క్యాబినెట్‌లో యోగాంధ్ర గురించి ప్రధాని మోదీ మెచ్చుకున్నారని.. ఈవెంట్ ఖర్చు రూ.60 కోట్లు.. దానిపై కూడా జగన్ అసత్యాలు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. పులివెందుల మెడికల్ కాలేజీకి రూ.481 కోట్లు ఖర్చు చేసిన జగన్.. పాడేరు, పార్వతీపురం కాలేజీలకు ఎందుకు ఖర్చు చేయలేదని ప్రశ్నించారు.కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత మంగళగిరి ఎయిమ్స్‌కు 31 లక్షల ఓపీలు వచ్చాయని... వేల కొలది ఆపరేషన్లు జరిగాయన్నారు. జగన్ ఐదేళ్ల కాలంలో కేవలం 20 లక్షల ఓపీలు మాత్రమే వచ్చాయని చెప్పుకొచ్చారు. సీఎం చంద్రబాబు నాయుడుకు ఎకనామిక్ టైమ్స్ వారు ఇచ్చిన అవార్డుతో జగన్ మోహన్ రెడ్డికి కడుపు మంట మరింత పెరిగిందని... అందుకే వచ్చి అబద్ధాలు ఆడుతున్నారని ఫైర్ అయ్యారు. టీడీపీ ప్రభుత్వ హయంలో వైద్య రంగంలో 4వ స్థానంలో ఉన్న ఏపీ రాష్ట్రాన్ని జగన్ 10వ స్థానానికి తీసుకెళ్లారని విమర్శించారు. పరకామణి కేసు చిన్నది అనడంతో దేవాలయాలు, హిందువులపై జగన్ అభిప్రాయం ఏంటో అర్థమవుతోందన్నారు. చెడ్డీల కంపెనీ పక్క రాష్ట్రాలకు తరిమేసిన జగన్ గూగుల్ తీసుకొచ్చాడనటం హాస్యాస్పదమని మాజీ మంత్రి దేవినేని ఉమా వ్యాఖ్యలు చేశారు.

# డిజిటల్ అరెస్టు పేరుతో హెడ్ మాస్టర్‌కే టోకరా

**గుంటూరు:** సాంకేతిక పరిజ్ఞానం పెరిగే కొద్దీ కేటుగాళ్లు రెచ్చిపోతున్నారు. విద్యావంతులే లక్ష్యంగా లక్షలు, కోట్లు కొట్టేస్తున్నారు. ఒకప్పుడు గ్రామీణ పేదలు, నిరక్షరాసులకు ఫోన్లు చేసి మోసాలకు పాల్పడేవారు. బ్యాంకు అధికారులమని చెప్తూ అకౌంట్లలో సొత్తు కాజేసేవారు. అయితే, ఇటీవల కాలంలో డిజిటల్ అరెస్టులు పెరిగిపోయాయి. పెద్దపెద్ద చదువులు చదివిన వారు, ఎమ్మెల్యేలు, ఎంపీలు వంటి రాజకీయ నేతలూ, బిజినెస్ మ్యాన్లు ఈ డిజిటల్ అరెస్టుల బారిన పడుతున్నారు. ఏకంగా లక్షలు, కోట్లు పోగొట్టుకుంటున్నారు. నిందితులను పట్టుకోవడమూ కష్టం కావడంతో ఇటీవల ఈ తరహా నేరాలు విపరీతంగా పెరిగిపోతున్నాయి. అయితే, డిజిటల్ నేరస్తులకు ఎప్పటికప్పుడు చెక్ పెడుతున్న పోలీసులు.. వారి ఆట కట్టిస్తున్నారు. తాజాగా అటువంటి ఘటనే గుంటూరు జిల్లాలో చోటు చేసుకుంది. గుంటూరు జిల్లా కాకుమాను పోలీస్ స్టేషన్ పరిధిలో ఓ పాఠశాల హెడ్ మాస్టర్‌ను బురిడీ కొట్టించారు సైబర్ నేరస్తులు. తాము సీఐడీ అధికారులమని ప్రధానోపాధ్యాయుడికి




ఫోన్ చేసిన కేటుగాళ్లు.. హ్యూమన్ ట్రాఫికింగ్ కేసులో మీ పేరు ఉందంటూ ఆయనపై బెదిరింపులకు దిగారు. డిజిటల్ అరెస్టు చేయబోతున్నట్లు భయభ్రాంతులకు గురి చేశారు. అయోమయంలోకి నెట్టేసి ఆపై డబ్బులు డిమాండ్ చేశారు. అరెస్టు చేయకుండా ఉండాలంటే రూ.42లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. హెడ్ మాస్టర్ నుంచి చివరికి రూ.22లక్షలు దండుకున్నారు. ఈ మేరకు నగదును విశాఖపట్నానికి చెందిన ఇంద్రవస్థ హాస్పిటల్ డైరెక్టర్ అకౌంట్‌కి ట్రాన్స్ ఫర్ చేశారు ఉపాధ్యాయుడు. అయితే, తాను మోసపోయినట్లు గుర్తించిన బాధితుడు వెంటనే కాకుమాను పోలీసులను ఆశ్రయించారు. కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు.కాల్ డేటా, నగదు ట్రాన్స్ ఫర్ అయిన వివరాల ఆధారంగా విచారణ ప్రారంభించారు. విచారణలో ఇంద్రవస్థ హాస్పిటల్ డైరెక్టర్ సురేశ్ నాయుడి ఖాతాకు నగదు బదిలీ అయినట్లు గుర్తించారు. అతన్ని విచారించగా.. కేటుగాళ్ల నుంచి 3 స్మార్ట్ ఫోన్లు, రూ.50వేలు స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. నేరానికి పాల్పడిన ఇంద్రవస్థ హాస్పిటల్ అకౌంట్ కిట్‌ను సీజ్ చేసినట్లు వెల్లడించారు. డిజిటల్ అరెస్టులు అనేవి ఉండవని.. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ సూచించారు. అలాంటి కాల్స్ చేసి ఎవరైనా బెదిరింపులకు దిగితే వెంటనే పోలీసులను సంప్రదించాలని కోరారు. మోసాలకు గురై ఆర్థికంగా నష్టపోవద్దని హితవు పలికారు.

# లోక్‌సభ నిరధిక వాయిదా ఆమోదం పొందిన కీలక బిల్లులు

**న్యూఢిల్లీ:** పార్లమెంట్ శీతాకాల సమావేశాలు తో(శుక్రవారం) ముగిశాయి. లోక్‌సభ నిరవదిక వాయిదా పడింది. డిసెంబర్ 1వ తేదీన సమావేశాలు మొదలయ్యాయి. 19వ తేదీ () వరకు కొనసాగాయి. మొత్తం 15 రోజుల పాటు సమావేశాలు జరిగాయి. పార్లమెంట్ శీతాకాల సమావేశాలు వాడీ వేడిగా సాగాయి. సమావేశాల సందర్భంగా లోక్‌సభ పలు కీలక బిల్లులకు ఆమోదం తెలిపింది.లోక్ సభ ఆమోదం తెలిపిన కీలక బిల్లులు.మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం స్థానంలో 'వీబీ జీ రామ్ జీ' పేరుతో తీసుకువచ్చిన బిల్లుకు లోక్‌సభ ఆమోదం తెలిపింది. ప్రతిపక్ష ఎంపీల ఆందోళనలు, నిరసనల మధ్య ఈ బిల్లును ఆమోదించారు. లోక్‌సభలో బిల్లు ఆమోదం పొందిన నేపథ్యంలో ఈ బిల్లును రాజ్యసభలో ప్రవేశ పెట్టనున్నారు.అణు ఇంధన రంగంలో ప్రైవేట్ భాగస్వామ్యాన్ని ఆహ్వానించేందుకు ఉద్దేశించిన శాంతి బిల్లును పార్లమెంట్ ఆమోదించింది. సస్టెయినబుల్ హార్నెసింగ్ అండ్ అడ్వాన్స్‌మెంట్ ఆఫ్ న్యూక్లియర్ ఎనర్జీ ఫర్ ట్రాన్స్‌ఫార్మింగ్ ఇండియా(శాంతి)



బిల్లును మూజువాణి ఓటుతో రాజ్యసభ ఆమోదించింది.బీమా రంగంలో విదేశీ పెట్టుబడుల పరిమితిని 100 శాతానికి పెంచే బీమా సవరణ బిల్లు (సబ్ కా బీమా సబ్ కా రక్ష)ను ప్రతిపక్షాల నిరసనల మధ్యే లోక్‌సభ ఆమోదించింది.మణిపూర్ గూడ్స్ అండ్ సర్వీసెస్ ట్యాక్స్(రెండవ సవరణ) బిల్లు 2025 కి లోక్ సభ ఆమోదం తెలిపింది.సెంట్రల్ ఎక్సైజ్ (సవరణ) బిల్లు 2025.నేషనల్ సెక్యూరిటీ సెస్ బిల్లు 2025.సెక్యూరిటీస్ మార్కెట్స్ కోడ్ బిల్లు 2025.ఉన్నత విద్యా కమిషన్ బిల్లు 2025.జన్ విశ్వాస్(నిబంధనల సవర) బిల్లు,దివాళా, దివాళా కోడ్ (సవరణ) బిల్లు.పారదర్శకంగా భూసేకరణ కోసం జాతీయ రహదారుల(సవరణ) బిల్లు. కంపెనీల చట్టం సవరించడానికి కార్పొరేట్ చట్టాలు(సవరణ) బిల్లులకు లోక్ సభ ఆమోదం తెలిపింది.

# బీజాపూర్ జిల్లాలో ఎన్ కౌంటర్ మావోయిస్ట్ మృతి



**ఛత్తీస్‌గఢ్ :** ఛత్తీస్‌గఢ్‌లో మావోయిస్టులకు షాకుల మీద షాకులు తగులుతున్నాయి. భద్రతా దళాలు, మావోయిస్టులకు మధ్య చోటుచేసుకుంటున్న ఎన్ కౌంటర్లలో పెద్ద ఎత్తున మావోయిస్టులు ప్రాణాలు కోల్పోతూ ఉన్నారు. శుక్రవారం బీజాపూర్ జిల్లాలో డీఆర్జీ జవాన్లకు మావోయిస్టులకు మధ్య ఎదురు కాల్పులు జరిగాయి. ఈ ఎదురు కాల్పుల్లో ఓ మావోయిస్టు ప్రాణాలు కోల్పోయాడు. సంఘటనా స్థలం నుంచి భద్రతా దళాలు ఆయుధాలను స్వాధీనం చేసుకున్నాయి. ఇంద్రావతి ప్రాంతంలోని అడవుల్లో మావోయిస్టులు ఉన్నారనే సమాచారంతో డీఆర్జీ జవాన్లు సెర్చ్ ఆపరేషన్ ప్రారంభించారు.ఉదయం నుంచి డీఆర్జీ బృందానికి, మావోయిస్టులకు మధ్య అడపాదడపా కాల్పులు జరుగుతున్నాయి. ఎదురుకాల్పుల ఘటనను ఎస్పీ జితేంద్ర కుమార్ యాదవ్ ధృవీకరించారు. భైరంగఢ్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఎన్ కౌంటర్ జరిగినట్లు తెలిపారు. కాగా, ఛత్తీసగఢ్‌లోని సుక్మా జిల్లా కిష్టారం అడవుల్లో మావోయిస్టులు, డీఆర్జీ బలగాల మధ్య గురువారం జరిగిన కాల్పుల్లో ముగ్గురు మావోయిస్టులు మృతి చెందారు. వీరిలో ఒక మహిళ కూడా ఉంది. కిష్టారం అడవుల్లో మావోయిస్టులు ఉన్నారనే సమాచారంతో డీఆర్జీ బలగాలు కూంబింగ్ చేపట్టగా ఈ ఎన్‌కౌంటర్ జరిగింది. చనిపోయినవారు మావోయిస్టు పార్టీ కిష్టారం ఏరియా కమిటీ సభ్యులైన మడివి జోగా, సోది బండి, నుప్పో బజ్జీ (మహిళ)గా పోలీసులు గుర్తించారు.

# నా విజయం వెనుక భార్య త్యాగం ఉంది

**చెన్నై:** ప్రతి పురుషుడి విజయం వెనుక స్త్రీ ఉంటుంది అనేది సుప్రసిద్ధ నానుడి అని, ఆ కోవలోనే తన విజయపరంపరల వెనుక తన సతీమణి ఆదరణ, ప్రోత్సాహం, త్యాగం దాగి ఉందని, ఆమె ఓర్పుగా ఉండడం వల్లే తానింతటి ఉన్నత స్థితికి చేరుకోగలిగానని ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్‌అన్నారు. భార్య చెప్పే మంచిమాటలను భర్త శిరసావహించాలని, అప్పుడే అన్యోన్య దాంపత్యం సాగుతుందన్నారు. గురువారం కొళత్తూరు నియోజకవర్గంలోని రూ.25.72 కోట్లతో నిర్మించిన అన్నా కళ్యాణమండపాన్ని ప్రారంభించిన, ఆయన 15 జంటలకు వివా హం జరిపించారు.అదేవిధంగా రూ.17.47 కోట్లతో జీకేఎం కాలనీలో ప్రభుత్వ ఆదర్శ మహోన్నత పాఠశాల, పెరియార్‌నగరంలో అముదం అంగడి (రేషన్‌షాపు) కూడా ఆయన ప్రాంభించారు. 15 జంటలకు వివాహాలు జరిపించి ఆశీర్వదించిన అనంతరం స్టాలిన్ మాట్లాడుతూ ప్రతి పది రోజులకూ తన సొంత నియోజకవర్గంలో పర్యటించడానికి మంత్రి శేఖర్‌బాబు కారణమని, తన నియోజకవర్గంలో కనీసం 10 కార్యక్రమాలకు తగ్గకుండా ఏర్పా



టు చేసి తనను ఆహ్వానించడం అలవాటుగా పెట్టుకున్నారని కొనియాడారు. ఈనియోజకవర్గం ప్రజల విజ్ఞప్తి మేరకు రాజీవ్‌గాంధీ స్మా రక సర్వజన ఆసుపత్రి (జీహెచ్) కంటే మరిన్ని సదుపాయాలతో పెరియార్ ఆస్పత్రి స్థాయిని పెంచామని తెలిపారు. నూతన వధూవరులకు తాను చెప్పదలచిందొకటేనని, భార్య మాటకు కట్టుబడితేనే మగవాడి జీవితం ధన్యమవుతుందని తెలిపారు. రాజకీయాల్లో ఉన్నత స్థితికి చేరటానికి తన భార్యే కారణమని, ఎమర్జెన్సీ రోజుల్లో యేడాదిపాటు జైలు శిక్ష అనుభవించానని, తాను ఏ జైలులో ఉన్నానో కూడా తెలియని పరిస్థితుల్లో తన సతీమణి సహనం పాటించిందని, లేకుంటే తానింత ఉన్నత స్థితికి చేరేవాడిని కానన్నారు.తనకు కష్టాలు ఎదురైనప్పుడల్లా ఆమె ఉత్సాహపరస్తూ ఉండేవారని స్టాలిన్ వివరించారు. తన సమక్షంలో వివాహం చేసుకున్న 15 జంటలకు తానిచ్చే సలహా ఒక్కటేనని తమకు పుట్టబోయే బిడ్డలకు అందమైన పేర్లు పెట్టాలని సూచించారు. కార్యక్రమంలో మంత్రులు కేఎన్ నెహ్రూ, పీకే శేఖర్‌బాబు, అన్బిల్ మహేష్, మేయర్ ఆర్ ప్రియ, ఎమ్మెల్యేలు తాయగం కవి, జోసెఫ్ సామువేల్, వెట్రి అళగన్, డిప్యూటీ మేయర్ మహేషకుమార్, కార్పొరేషన్ కమిషనర్ కుమారగురుబరన్, డిప్యూ టీ కమిషనర్ గట్టా రవి, మాజీ శాసనసభ్యుడు రంగనాధన్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళా న్యాయవాదిపై పోలీస్ స్టేషన్‌లో లైంగిక వేధింపులు



**లక్నో:** ఒక క్లయింట్‌కు సహాయంగా పోలీస్ స్టేషన్‌కు వెళ్లిన మహిళా న్యాయవాదిపై పోలీసులు దురుసుగా ప్రవర్తించారు. ఆమెను శారీరకంగా హింసించడంతో పాటు లైంగికంగా వేధించారు. ఆ మహిళా లాయర్ సుప్రీంకోర్టును ఆశ్రయించింది. ఈ నేపథ్యంలో ఆ పోలీస్ స్టేషన్‌లోని సీసీటీవీ ఫుటేజ్‌ను అత్యున్నత న్యాయస్థానం కోరింది. డిసెంబర్ 3న అర్ధరాత్రి దాటిన తర్వాత మహిళా న్యాయవాది ఒక క్లయింట్‌కు సహాయంగా ఉత్తరప్రదేశ్ నోయిడా సెక్టార్ 126లోని పోలీస్ స్టేషన్‌కు వెళ్లింది. తీవ్రంగా గాయపడిన క్లయింట్ వినయ్ సింఘాల్ ఫిర్యాదుపై తప్పనిసరిగా ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని ఆమె పట్టుబట్టింది.కాగా, ఆ సమయంలో డ్యూటీలో ఉన్న స్టేషన్ హౌస్ ఆఫీసర్‌తో పాటు పోలీసులు ఆ మహిళా న్యాయవాదిని అక్రమంగా నిర్బంధించారు. అర్ధరాత్రి 12.30 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు ఆమెను శారీరకంగా హింసించారు. లైంగికంగా వేధించారు. మహిళా లాయర్ ధరించిన నల్లకోటును చించారు. రహస్య వీడియో రికార్డర్ కోసం ఆమె దుస్తులను తనిఖీ చేశారు. తాకి అసభ్యకరంగా ప్రవర్తించినట్లు ఆమె ఆరోపించింది.

# ఆ సీట్ల కోసం షిండే పట్టు మహాయుతిలో విభేదాలు తీవ్రం

**ముంబై:** మహారాష్ట్ర లో త్వరలో జరుగనున్న బీఎంసీ ఎన్నికల్లో సీట్ల పంపకాల విషయంలో షిండే సారథ్యంలోని శివసేన, బీజేపీ మధ్య ప్రతిష్టంభన నెలకొంది. 2017 బ్రిహాన్ ముంబై మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల ఫలితాలను ప్రస్తావిస్తూ ఆ సమయంలో ఐక్య శివసేన గెలిచిన 84 సీట్లు తమకే కేటాయించాలని షిండే శివసేన డిమాండ్ చేసినట్టు తెలుస్తోంది. అయితే ఈ డిమాండ్‌ను బీజేపీ నిర్ద్వంద్వంగా తోసిపుచ్చినట్టు సమాచారం.ప్రస్తుత పరిస్థితికి, 2017 నాటి పరిస్థితికి చాలా తేడా ఉందని బీజేపీ వాదనగా ఉంది. షిండే శివసేన, ఉద్ధవ్ థాక్రే శివసేన మధ్య ముఖాముఖీ పోటీ వల్ల మహాయుతి కూటమికి నష్టం జరుగుతుందని బీజేపీ చెబుతోంది. షిండే శివసేన ఎక్కడైతే బలంగా ఉందో గెలుపు అవకాశాలు మెండుగా ఉన్నాయో ఆయా సీట్లను మాత్రమే కేటాయించగలమని బీజేపీ స్పష్టం చేసినట్టు తెలుస్తోంది. బీఎంసీలోని 227 సీట్లలో ఇరు పార్టీల మధ్య 77 సీట్ల విష



యంలో విభేదాలు తలెత్తాయి. రాబోయే రెండు రోజుల్లో ఈ ప్రతిష్టంభనకు తెరపడే ఆవకాశం ఉంది.పోలింగ్ షెడ్యూల్బీ ఎంసీతో పాటు మహారాష్ట్రలోని 29 మున్సిపల్ కార్పొరేషన్లకు ఎన్నికల షెడ్యూల్‌ను డిసెంబర్ 15న రాష్ట్ర ఎన్నికల కమిషన్ ప్రకటించింది. 2026 జనవరి 15న ఒకే విడతలో ఈ ఎన్నికలు జరుగనున్నారు. జనవరి 16న ఫలితాలు వెలువడతాయి.కమిటీ ఏర్పాటుబీఎంసీ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల ఎంపిక కోసం ముంబై బీజేపీ అధ్యక్షుడు అమిత్ సతమ్ 20 మంది సభ్యుల కమిటీని ఏర్పాటు చేశారు. అమిత్ సతమ్ చైర్మన్‌గా వ్యవహరించే ఈ కమిటీలో కేంద్ర మంత్రి పీయూష్ గోయెల్, జాతీయ ప్రధాన కార్యదర్శి వినోద్ తావ్డే, రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ రాహుల్ నార్వేకర్‌తో పాటు పలువురు రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు సభ్యులుగా ఉన్నారు.

# బీజేపీ రాష్ట్ర చీఫ్ సంచలన కామెంట్ ఆయన ఓ ఔట్ గోయింగ్ సీఎం

**బెంగళూరు:** బెళగావి సువర్ణసౌధ వేదికగా రాష్ట్రానికి చెందిన ఇద్దరు ముఖ్యనేతల మాటల తూటాలు పేల్చారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు విజయేంద్రఆరోపణలకు డీసీఎం డీకే శివకుమార్ ధీటైన పదజాలంతో తిప్పికొట్టారు. గురువారం విజయేంద్ర మీడియాతో మాట్లాడుతూ సిద్దరామయ్య అవుట్‌గోయింగ్ సీఎం అన్నారు. ఖజానా ఖాళీ చేశారని ప్రతి విషయంలోను గ్రాంట్ల లోటు అన్నారు. కాంగ్రెస్ పాలనలో అవినీతి పెరిగిందని వాల్మీకి అభివృద్ధి కార్పొరేషన్‌లో 90 కోట్ల రూపాయలకు పైగా దాకా అవినీతి జరిగిందన్నారు.ఆయనో కలెక్షన్ కింగ్: డీకేఇదే విషయమై డీసీఎం డీకే శివకుమార్ తీవ్రంగా స్పందించారు. తండ్రి యడియూరప్ప పేరు చెడిపారని అతడో కలెక్షన్ కింగ్ అంటూ విజయేంద్రను ఉద్దేశించి మండిపడ్డారు. ఎక్కడెక్కడో తిరుగుతూ మాట్లాడటం కాదని అసెంబ్లీలో ప్రశ్నిస్తే సమాధానం చెబుతానన్నారు. విజయేంద్రకు సభలోను జీవితంలోనూ, రాజకీయంగాను అనుభవం లేదన్నారు. విజయేంద్ర ఓ పెద్ద



కలెక్షన్ మాస్టర్ అన్నారు. అతడి ట్రాన్స్‌ఫర్ కలెక్షన్ గురించి విడమరచి చెప్పాలా అంటూ సవాల్ చేశారు.అయితే డీకే శివ కుమార్ వ్యాఖ్యలపైనా విజయేంద్ర ధీటుగా స్పందించారు. డీకే శివకుమార్ నుంచి పాఠాలు నేర్చుకోవాల్సిన గతి తనకు పట్టలేదన్నారు. మాట్లాడే ముందు నోరు అ దుపులో పెట్టుకోవాలన్నారు. తన గురించి, తన తండ్రి గురించి మాట్లాడే ముందు తెలుసుకోవాలన్నారు. తాను రోజు అసెంబ్లీకు వస్తున్నానని కేవలం బుధవారం మాత్రమే ఢిల్లీ వెళ్ళానని అంతకు మించి రోజూ సభలో ఎన్ని అంశాలపై మాట్లాడానో తెలుసుకోవాలన్నారు.మాజీ మంత్రి రాజణ్ణ స్పందిస్తూ మేం కూడా విజయేంద్ర అవుట్ గోయింగ్ బీజేపీ ప్రెసిడెంట్ అంటామన్నారు. ఇలాంటి వ్యాఖ్యలను జీర్ణించుకునే ఆయనకు సత్తా ఉందా అని సవాల్ విసిరారు. అనవసర ఆరోపణలు చేస్తే సహించేది లేదని, బీజేపీ నేతలు నిజమెరిగి మాట్లాడాలన్నారు. కాంగ్రెస్ గ్యారెంటీలు, అభివృద్ధిని చూసి ఓర్వలేకనే అనవసర ఆరోపణలు చేస్తున్నారని మండి పడ్డారు. సభలో ఇరు వర్గాలకు తీవ్ర వాగ్వాదం జరిగింది.

# జీ రామ్ జీ బిల్లు ఆమోదంపై రాత్రంతా ప్రతిపక్షాల నిరసన

**న్యూఢిల్లీ:** మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామి పథకాన్ని వీజీ–జీ రామ్ జీగా మార్పు చేసిన బిల్లును పార్లమెంటు ఆమోదించడంపై ప్రతిపక్షాలు నిరసన తెలిపాయి. ఎంపీలు గురువారం రాత్రంతా పార్లమెంటు ఆవరణలో ధర్నా చేశారు. 12 గంటలపాటు నిరసన కొనసాగించారు.వికసిత్ భారత్ గ్యారెంటీ రోజ్‌గార్, అజీవిక మిషన్ (గ్రామీణ్) (వీజీ–జీ రామ్ జీ) బిల్లును ప్రతిపక్షాల నిరసనల మధ్య గురువారం పార్లమెంటు ఆమోదించి




ంది. రాజ్యసభలో అర్ధరాత్రి తర్వాత దీనికి ఆమోదం తెలిపారు.కాగా, ప్రస్తుత ఎంజీఎన్ఆర్ఈజీఏ పథకం నుంచి మహాత్మా గాంధీ పేరు తొలగించడంపై ప్రతిపక్షాలు మండిపడ్డాయి. ప్రతిపక్ష ఎంపీలు గురువారం రాత్రంతా పార్లమెంటు ఆవరణలో 12 గంటల పాటు ధర్నా చేశారు. కొత్త బిల్లు రైతులు, గ్రామీణ పేదల వ్యతిరేకమని ఆరోపించారు. గ్రామీణ ఉపాధి హామీ పథకం నుంచి మహాత్మా గాంధీ పేరు తొలగించడంపై దేశ వ్యాప్తంగా నిరసనలు చేపడతామని తెలిపారు.

# మ్యూజియానికి నెహ్రూ లేఖలను సోనియా తిరిగి ఇవ్వాలి

**న్యూఢిల్లీ, డిసెంబర్ 19:** భారత తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూకు సంబంధించి లేఖలను ప్రైమ్ మినిస్టర్స్ మ్యూజియం అండ్ లైబ్రరీకి (పీఎం ఎల్) కాంగ్రెస్ అగ్రనేత సోనియా గాంధీ తిరిగి ఇవ్వాలని కేంద్ర మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ అన్నారు. పీఎంఎంఎల్ నుంచి లేఖలను తీసుకెళ్లడంపై ఈ మేరకు ప్రశ్నలు లేవనెత్తారు. దేశ డాక్యుమెంటరీ వారసత్వాన్ని కాపాడుకునే ప్రయోజనం కోసం వాటిని తిరిగి ఇవ్వాలని ఆయన కోరారు.' 1971 నుంచి 1992 మధ్య 9 వేర్వేరు సందర్భాల్లో జవహర్‌లాల్ నెహ్రూకు సంబం ధించిన సుమారు 4 లక్షల పత్రాలు ప్రధాని మ్యూజియానికి అం దజేశారు. ఈ పత్రాలు అప్పగించినప్పుడు స్పష్టంగా ఇవి బహు మతులు కావు, కేవలం భద్రపరచడానికి ఇచ్చినవే అని రాసి ఉంది. ఈ నిబంధనను ఉపయోగించుకొని 2008లో సోనియా గాంధీ ఆదేశాల మేరకు ఎంవీ రాజన్ అక్కడికి వెళ్లి, భద్రపరచిన పత్రాల్లో కొన్నిటిని తిరిగి కావాలని చెప్పి తీసుకెళ్లారు. తర్వాత 21 వేల పత్రాలను తిరిగి ఇచ్చారు. అయితే ఆ లేఖలను తిరిగి ఇవ్వాలని పీఎం మ్యూజియం సోనియా గాంధీని కోరింది. దానికి సోనియా గాంధీ స్పందిస్తూ ఈ విషయం పరిశీలిస్తాను అని సమాధానం ఇచ్చారు. కానీ పత్రాలు తిరిగి ఇవ్వలేదు. ఆ పత్రాల ను ప్రధాని మ్యూజియానికి తిరిగి ఇవ్వాలని నేను ఆమెను కోరుతున్నాను'



అని గజేంద్ర సింగ్ షెకావత్ అన్నారు. అంతుకుముందు 'ప్రధానమంత్రుల మ్యూజియం నుంచి నెహ్రూ ప్రైవేటు పేపర్లు గల్లంతు అయ్యాయా?' అని ప్రశ్నిస్తూ బీజేపీ ఎంపీ సంబిత్ పాత్ర అడిగిన ఓ ప్రశ్నకు ఈమేరకు కేంద్ర సాం స్కృతిక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ రాతపూర్వక సమా ధానం ఇచ్చారు. దేశ తొలి ప్రధానికి సంబంధించిన ఏ ఒక్క డాక్యుమెంట్ కూడా మ్యూజియం నుంచి మిస్ కాలేదని తేల్చి చెప్పారు. అవి కాంగ్రెస్ మాజీ చీఫ్ సోనియాగాంధీ దగ్గరే ఉన్నా యని తెలిపారు. నెహ్రూకు సంబంధించిన పేపర్లను తిరిగి మ్యూ జియానికి ఇచ్చేయమని ఇప్పటికే ఆమెను కోరామని వెల్లడించారు. దీనిపై కాంగ్రెస్ ఎంపీ జైరాం రమేశ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. నెహ్రూ ప్రైవేటు పేపర్లు సోనియాగాంధీ వద్ద ఉన్నాయనే ఆరోపణ చేసినందుకు క్షమాపణ చెప్పాలని కేంద్ర సర్కారును డిమాండ్ చేశారు. ఆ పేపర్లు సోనియాగాంధీ వద్ద లేకపోయినా, వాటిని తిరిగి ఇచ్చేయాలని ఆమెను కోరడం సరికాదన్నారు.నెహ్రూ ఎవరికి లేఖలు రాశారు?చరిత్రక ప్రాముఖ్యత కలిగిన నెహ్రూ లేఖలను జవహర్ లాల్ నెహ్రూ మెమోరియల్ 1971లో నెహ్రూ మెమోరియల్ మ్యూజియం అండ్ లైబ్రరీకి అప్పగించింది. అయితే 2008లో 51 బాక్సుల్లో ప్యాక్ చేసిన వాటిని సోనియాగాంధీకి పంపారు. తండ్రి మోతీలాల్ నెహ్రూ, తల్లి స్వరూపా రాణి, సోదరీమణులు విజయలక్ష్మీ పండిట్, క్రిష్ణ హుతీసింగ్, కుమార్తె ఇందిరాగాంధీ, ఎడ్వినా మౌంట్‌బాటన్, పీఎన్ హక్సర్, ఆల్బర్ట్ ఐన్‌స్టీన్, జయప్రకాశ్ నారాయణ్, బాబు జగ్జీవన్ రామ్ వంటి వారికి నెహ్రూ లేఖలు రాశారు. సాధారణంగా ఇలాంటి లేఖలు, డైరీలు, నోట్సులను పరిశోధకుల కోసం లైబ్రరీలు, పరిశోధనా సంస్థలకు విరాళంగా ఇస్తుంటారు. మొదటి నుంచి న్యూఢిల్లీలోని నెహ్రూ మెమోరియల్ అండ్ లైబ్రరీ సొసైటీలో నెహ్రూ డాక్యుమెంట్లు ఉన్నాయి. 2023లో ఈ సొసైటీ పేరును ప్రధానమంత్రుల మ్యూజియం అండ్ లైబ్రరీ సొసైటీగా మార్చారు.

# అఫ్ఘానిస్థాన్‌ను వణికించిన భూకంపం మణిపూర్‌లోనూ ప్రకంపనలు

**అఫ్ఘానిస్థాన్ :** అఫ్ఘానిస్థాన్ లో భూకంపం సంభవించింది. శుక్రవారం ఉదయం భూమి ఒక్కసారిగా కంపించింది. రిక్టరు స్కేలుపై భూకంపం తీవ్రత 4.1గా నమోదైనట్లు నేషనల్ సెంటర్ ఫర్ సిస్మోలజీ వెల్లడించింది. భూమికి 10 కిలోమీటర్ల లోతులో భూకంపం కేంద్రం ఉన్నట్లు తెలిపింది. అయితే, భూకంపం తీవ్రత స్వల్ప స్థాయిలోనే ఉండటంతో ప్రాణ, ఆస్తి నష్టం సంభవించలేదు. ఈ ప్రకంపనలతో ప్రజలు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. ఇండ్ల నుంచి బయటకు పరుగులు తీశారు.మరోవైపు ఈశాన్య రాష్ట్రం మణిపూర్ నూ భూమి కంపించింది. ఉఖ్రుల్‌లో ఇవాళ తెల్లవారుజామున 3 గంటల ప్రాంతంలో భూప్రకంపనలు చోటు చేసుకున్నాయి. రిక్టరు స్కేలుపై భూకంపం తీవ్రత 2.9గా నమోదైనట్లు నేషనల్ సెంటర్ ఫర్ సిస్మోలజీ తెలిపింది. భూమికి సుమారు 35 కిలోమీటర్ల లోతులో భూకంపం సంభవించినట్లు పేర్కొంది.



# శివమెత్తిన పాండ్యా 16 బంతుల్లోనే హాఫ్ సెంచరీతో రికార్డు.





పొట్టి ప్రపంచకప్ కోసం వెయింటింగ్.. అన్నట్టుగా హార్దిక్ పాండ్యా చెలరేగిపోతున్నాడు. మూడు నెలల తర్వాత పునరాగమనం మ్యాచ్‌లోనూ అభిమానులకు పూనకాలు తెప్పించిన పాండ్యా.. టీ20ల్లో వేగవంతమైన అర్ధ శతకం బాదేశాడు. సిరీస్ డిసైడర్ ఐదో మ్యాచ్‌లో శివమెత్తిన ఈ ఆల్‌రౌండర్ దక్షిణాఫ్రికా బౌలర్లను ఊచకోత కోస్తూ 16 బంతుల్లోనే హాఫ్ సెంచరీ కొట్టాడు. తద్వారా ఈ ఫార్మాట్లో టీమిండియా తరఫున రెండో వేగవంతమైన ఫిఫ్టీ నమోదు చేశాడీ హిట్టర్. అనంతరం స్టాండ్స్‌లోని తన ప్రేయసి మహీకా శర్మ వైపు చూస్తూ ఫ్లయింగ్ కిస్ ఇచ్చాడు పాండ్యా.పొట్టి ఫార్మాట్‌లో సంచలన ఇన్నింగ్స్‌లతో అలరించే హార్దిక్ పాండ్యా ఆటే వేరు. క్రీజులోకి వచ్చాడంటే బంతితో చెడుగుడు ఆడుకుంటాడీ పవర్ హిట్టర్. దక్షిణాఫ్రికాతో టీ20 సిరీస్‌లో తన ప్రతాపం చూపిస్తున్న భారత స్టార్ ఫాస్టెస్ట్ ఫిఫ్టీతో చెలరేగాడు. సూర్యకుమార్ యాదవ్ ఔటయ్యాక క్రీజులోకి వచ్చిన పాండ్యా.. సఫారీ బౌలర్లకు చుక్కలు చూపించాడు. కార్బిన్ బాష్ ఓవర్లో 6, 4, 6తో 16 బంతుల్లోనే అర్ధ శతకం సాధించాడీ చిచ్చరపిడుగు.అతడి విధ్వంసంతో అభిషేక్ శర్మ (17 బంతులు) మూడో స్థానానికి పడిపోయాడు. మాజీ ఆల్‌రౌండర్ యువరాజ్ సింగ్ 12 బంతుల్లోనే యాభైతో టాప్‌లో ఉన్నాడు. టీ20 ప్రపంచకప్ ఆరంభ సీజన్‌లో ఇంగ్లండ్‌పై ఒకే ఓవర్లో ఆరు సిక్సర్లతో చరిత్ర లిఖించిన యూవీ.. అదే ఊపుతో వేగవంతమైన ఫిఫ్టీని తన పేరిట రాసుకున్నాడు. కేఎల్ రాహుల్, సూర్యకుమార్ యాదవ్‌లు 18 బంతుల్లో హాఫ్ సెంచరీ తో ఆ తర్వాతి స్థానాల్లో కొనసాగుతున్నారు

# మీషో దూకుడు కేవలం 7 రోజుల్లో డబ్బు రెట్టింపు స్టాక్ ఎందుకు పెరుగుతోంది




దేశీయ స్టాక్ మార్కెట్లలో అమ్మకాల ఒత్తిడి కొనసాగుతోంది. వరుస సెషన్లలో సూచీలు పతనం అవుతున్నాయి. అయితే మార్కెట్లు పడిపోతున్నప్పటికీ కొన్ని స్టాక్స్ మాత్రం అద్భుతంగా రాణిస్తున్నాయి. ఇందులో ప్రధానంగా ఇటీవల స్టాక్ ఎక్స్ఛేంజీల్లో లిస్టయిన మీషో లిమిటెడ్. వరుస సెషన్లలో లాభాలు కొనసాగుతూనే ఉన్నాయి. గురువా రం రోజు కూడా దూసుకెళ్లింది. ఇది ఈ స్టాక్ ఆల్ టైమ్ గరిష్ఠ ధర కావడం విశేషం.ఈ ఆన్‌లైన్ షాపింగ్ యాప్ మీషో షేర్లు అద్భుతమైన ర్యాలీని చూస్తున్నాయి. 7 ట్రేడింగ్ సెషన్లలోనే కంపెనీ షేర్ ధర దాని నుండి రెట్టింపు అయింది. డిసెంబర్ 18న మీషో షేర్లు 8% పెరిగి రూ.233 రికార్డు గరిష్ట స్థాయికి చేరుకున్నాయి. లిస్టింగ్ అయినప్పటి నుండి స్టాక్ వేగవంతమైన పెరుగుదల కొనసాగించింది. ఈ పెరుగు దలతో మీషో స్టాక్ కేవలం 7 ట్రేడింగ్ సెషన్లలో దాని ఇష్యూ ధర రూ.111 నుండి దాదాపు 110% పెరిగింది. ఈ రోజు ర్యాలీ తర్వాత కంపెనీ మొత్తం మార్కెట్ క్యాప్ రూ.1 లక్ష కోట్లు దాటింది. ఇది దాని ఇష్యూ ధర నుండి రెట్టింపు అయింది.మునుపటి సెషన్‌లో అంతర్జాతీయ బ్రోకరేజ్ సంస్థ స్టాక్‌పై కొనుగోలు రేటింగ్ ఇచ్చింది. అలాగే రూ.220 టార్గెట్ ధరను సూచించింది. దానిని స్టాక్ ఇప్పటికే అధిగమించింది. కంపెనీ ఆస్తి, ప్రతికూల వర్కింగ్ క్యాపిటల్ మోడల్ స్థిరంగా సానుకూల నగదు ప్రవాహాన్ని ఉత్పత్తి చేయడంలో సహాయపడుతుందని యూబీఎస్ తెలిపింది. ఇది అనేక ఇతర ఇంటర్నెట్ కంపెనీల కంటే భిన్నంగా ఉంటుంది.కంపెనీ స్థితి మధ్య కంపెనీ నికర వస్తువుల విలువ ఏటా దాదాపు 30% చొప్పున బలంగా పెరుగుతుందని బ్రోకరేజ్ అంచనా వేసింది. ఇంకా సహకార మార్జిన్లు 6.8%కి మెరుగుపడవచ్చు. అలాగే నాటికి సర్దుబాటు చేసిన మార్జిన్లు 3.2%కి చేరుకోవచ్చు. యూబీఎస్ ప్రకారం.. వార్షిక క్రియాశీల కస్టమర్ల సంఖ్య 199 మిలియన్ల నుండి 518 మిలియన్లకు పెరగడం, ఆర్డర్‌ల సగటు సంఖ్య 9.2 నుండి 14.7కి పెరగడం ద్వారా ఈ వృద్ధి జరుగుతుంది. అయితే మెరుగైన లాజిస్టిక్స్ సామర్థ్యాల ప్రయోజనాలను కంపెనీ తన పెద్ద ప్లాట్‌ఫామ్ ద్వారా కస్టమర్‌లకు బదిలీ చేస్తున్నందున సగటు ఆర్డర్ విలువ రూ.274 నుండి రూ.233కి తగ్గవచ్చు.మీషో డిసెంబర్ 10న స్టాక్ మార్కెట్లోకి ప్రవేశించింది. ఇది దాని ఇష్యూ ధర కంటే ప్రీమియంతో లిస్టింగ్ అయింది. అలాగే మొదటి రోజు దాని ధర రూ.111 కంటే 53% ఎక్కువగా రోజుల పాటు స్వల్ప క్షీణత తర్వాత, స్టాక్ సోమవారం 3% కంటే ఎక్కువ పెరిగింది. మార్కెట్ అంతటా ఒత్తిడి ఉన్నప్పటికీ మంగళవారం కూడా దాని పెరుగుదల ధోరణిని కొనసాగించింది.

# టీ20 ప్రపంచకప్, న్యూజిలాండ్‌తో సిరీస్‌కు ఈ తేదీనే జట్లను ప్రకటించనున్న బీసీసీఐ



కొత్త ఏడాదిలో భారత్-శ్రీలంక సంయుక్తంగా ఐసీసీ టీ20 ప్రపంచ కప్ జరుగనున్నది. అదే సమయంలో స్వదేశంలో న్యూజిలాండ్‌తో జరిగే వన్డే, టీ20 సిరీస్‌లో భారత జట్టు తలపడనున్నది. ప్రపంచకప్, న్యూజిలాండ్‌తో సిరీస్‌కు భారత జట్టును ఎంపిక చేసేందుకు బీసీసీఐ సెలక్షన్ కమిటీ శనివారం సమావేశం కాబోతుందని సంబంధిత వర్గాలు వెల్లడించాయి. రాబోయే బిజీ షెడ్యూల్ నేపథ్యంలో భారత జట్టును ఎంపిక చేసేందుకు ముంబయిలోని బోర్డు ప్రధాన కార్యాలయంలో సమావేశం జరుగనున్నట్లు తెలిపింది. ఈ సమావేశంలో టీ20 ప్రపంచకప్ కోసం 15 మంది సభ్యులతో జట్టును.. అంతకంటే ముందు న్యూజిలాండ్‌తో జరిగే ఐదు మ్యాచుల టీ20 సిరీస్ కోసం జట్టును ఎంపిక చేయడంపై సెలక్షన్ కమిటీ దృష్టి సారించనున్నది.సెలక్షన్ కమిటీ ప్రస్తుతం ఉన్న జట్టును కొనసాగించేందుకే మొగ్గు చూపుతుంది. న్యూజిలాండ్‌తో సిరీస్‌కు ఎంపిక చేసిన టీ20 జట్టునే ప్రపంచకప్‌లో ఆడించే అవకాశం ఉంది. జట్టులో పెద్దగా ఊహించని మార్పులు ఏవీ ఉండవని భావిస్తున్నారు. 15 మంది సభ్యుల జట్టును ఐసీసీకి ముందుగానే సమర్పించాల్సి ఉన్నప్పటికీ.. టోర్నీ మొదలయ్యే సమయానికి ఆటగాళ్లను మార్చుకునే అవకాశం ఉందని బీసీసీఐ వర్గాలు తెలిపాయి. ఎవరైనా ఆటగాళ్లు గాయాల బారినపడినా.. ఫామ్‌లో గణనీయమైన మార్పులు ఎదురైనా ఎదుర్కొనేందుకు టీమ్ మేనేజ్‌మెంట్‌కు కొంత వెసులుబాటును కల్పిస్తుందని సంబంధిత వర్గాలు తెలిపాయి.భారత్ న్యూజిలాండ్‌తో వన్డే సిరీస్‌కు సైతం ఆతిథ్యం ఇస్తుంది. ఇరు జట్లు జనవరి 11 నుంచి 31 వరకు మూడు వన్డేలు, ఐదు టీ20 మ్యాచ్‌లు ఆడుతాయి. టీ20 ప్రపంచకప్ ఫిబ్రవరిలో మొదలవుతుంది. టీమిండియా తొలి మ్యాచ్‌ను ఫిబ్రవరి 7న ముంబయిలో యూఎస్ఏతో ఆడుతుంది. ఆ తర్వాత ఫిబ్రవరి 12న నమీబియాతో ఢిల్లీలో ఆడుతుంది. ఆ తర్వాత గ్రూప్ దశలో భాగంగా ఫిబ్రవరి 15న కొలంబోలోని ఆర్ ప్రేమదాస స్టేడియంలో పాకిస్తాన్‌తో మ్యాచ్ ఆడుతుంది. అనంతరం ఫిబ్రవరి 18న అహ్మదాబాద్‌లోని భారీ నరేంద్ర మోదీ స్టేడియంలో నెదర్లాండ్స్‌తో చివరి గ్రూప్ మ్యాచ్ ఆడుతుంది. ఇప్పటికే ఐసీసీ షెడ్యూల్‌ను ఖరారు చేసిన విషయం తెలిసిందే.ఇదిలా ఉండగా.. ప్రపంచకప్‌కు ముందు టీమిండియా కెప్టెన్‌తో పాటు పలువురు ఆటగాళ్ల ఫామ్‌పై ఆందోళన కొనసాగుతున్నది. టీ20 సారథి సూర్య కుమార్ యాదవ్ ఫామ్ లేమితో సతమతమవుతున్నాడు. నిలకడగా పరుగులు లేయలేకపోవడంతో తీవ్ర విమర్శలు ఎదురవుతున్నాయి. బ్యాట్‌తో పరుగులు చేయలేకపోయినా కెప్టెన్‌గా రికార్డు బాగుంది. ఈ క్రమంలో ప్రపంచకప్‌లో జట్టును నడిపించేందుకు బీసీసీఐ, సెలక్షన్ కమిటీ సూర్యపైనే నమ్మకం ఉంచే అవకాశాలు బలంగా కనిపిస్తున్నాయి. ఇక వైస్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్ స్థానం ప్రశ్నార్థకంగా ఉంది. ప్రపంచకప్ జట్టులో చోటుపై అనిశ్చితి కొనసాగుతున్నది. గిల్ టెస్టులు, వన్డే ఫార్మాట్‌లో సారథిగా కొనసాగుతున్నప్పటికీ.. టీ20లో మాత్రం పెద్ద స్కోర్ లేయలేక ఇబ్బందిపడుతున్నాడు. దాంతో జట్టులో స్థానం ప్రశ్నార్థకంగా మారింది. ప్రస్తుతం, సంజు శాంసన్‌తో పాటు పలువురు యువ ఆటగాళ్ల గిల్ పోటీని ఎదుర్కొంటున్నాడు. గిల్ ఫామ్ మెరుగుపడకపోతే 2024 ప్రపంచకప్ గెలిచిన జట్టులో అత్యద్భుతంగా రాణించిన జైస్వాల్ అతని స్థానంలోకి వచ్చే అవకాశం ఉందని భావిస్తున్నారు.

# కష్టమర్లకు హెచ్‌డీఎఫ్‌సీ షాక్ వడ్డీ రేట్లపై కీలక అప్డేట్





ప్రముఖ ప్రైవేట్ బ్యాంక్ హెచ్‌డీఎఫ్‌సీ షాక్ ఇచ్చింది. ఫిక్స్ డ్ డిపాజిట్ రేట్లను తగ్గించింది. ఇటీవల రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రెపో రేటును తగ్గించిన విషయం తెలిసిందే. గతంలో 5.50 శాతంగా ఉన్న రెపో రేటును 5.25 శాతానికి తగ్గించింది. అంటే 25 బేసిస్ పాయింట్ల మేర తగ్గిస్తూ నిర్ణయం తీసుకుంది. ఈ నిర్ణయాన్ని బ్యాంకులన్నీ అమలు చేస్తున్నాయి. అందులో భాగంగా వడ్డీ రేట్లను బ్యాంకులన్నీ తగ్గిస్తున్నాయి. దీని వల్ల ఈఎంఐ, కొత్తగా లోన్లు తీసుకునేవారికి లాభం జరగనుండగా.. బ్యాంకుల్లో ఫిక్స్‌డ్ డిపాజిట్ చేయాలనుకువారికి నష్టం జరగనుంది.కొత్త వడ్డీ రేట్లు ఫిక్స్‌డ్ డిపాజిట్లకు హెచ్‌డీఎఫ్‌సీ కొత్త వడ్డీ రేట్లను నిర్ణయించింది. ఏడాదిలోపు కాలవ్యవధి గల ఫిక్స్‌డ్ డిపాజిట్లపై 5.75 శాతం వడ్డీ రేటును ప్రకటించింది. ఇక 2 సంవత్సరాల టెన్యూర్ గల వాటిపై 6.45 శాతం, 5 ఏళ్ల టెన్యూర్ గల ఫిక్స్ డ్ డిపాజిట్లపై వడ్డీ 6.40 శాతంగా వడ్డీ రేట్లను ఫిక్స్ చేసింది. ఇక 5 నుంచి 10 ఏళ్ల కాలవ్యవధి గల ఫిక్స్‌డ్ డిపాజిట్లపై వడ్డీ రేట్లను 6.15 శాతంగా నిర్ణయించింది. డిసెంబర్ 15 నుంచి ఈ కొత్త వడ్డీ రేట్లను అమల్లోకి తెచ్చింది.తగ్గిస్తున్న బ్యాంకులు ఇప్పటికే చాలా బ్యాంకులు రెపో రేటు ఆధారంగా వడ్డీ రేట్లలో మార్పులు చేశాయి. కెనరా, పంజాబ్ నేషనల్ బ్యాంక్, ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వడ్డీ రేట్లను సవరించింది. ఇక త్వరలో అన్ని బ్యాంకులు వడ్డీ రేట్లలో మార్పులు చేయునున్నాయి. దీని వల్ల ఫిక్స్ డ్ డిపాజిట్ చేసేవారికి వడ్డీ రేట్లు తగ్గనున్నాయి.

# కోచ్ కాదు మేనేజర్ గౌతమ్ గంభీర్ పాత్రపై ఆసక్తికర వ్యాఖ్యలు చేసిన కపిల్ దేవ్



టీమిండియా దిగ్గజ కెప్టెన్ కపిల్ దేవ్ హెడ్‌కోచ్ పాత్రపై సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆధునిక క్రికెట్‌లో హెడ్‌కోచ్ పాత్ర ఆటగాళ్లకు శిక్షణ ఇవ్వడం కంటే వారిని మేనేజ్ చేయడమే ఎక్కువగా ఉంటుందన్నారు. ప్రస్తుత భారత ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్ పనితీరు శైలిపై విమర్శలు వెల్లువెత్తుతున్న నేపథ్యంలో కపిల్ దేవ్ చేసిన వ్యాఖ్యలు సర్వత్రా చర్చనీయాంశంగా మారాయి. ఇండియన్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఐసీసీ శతాబ్ది కార్యక్రమంలో మాట్లాడుతూ ఈ రోజుల్లో కోచ్ అనే పదాన్ని తప్పుగా అర్థం చేసుకుంటున్నారని.. గౌతమ్ గంభీర్ కోచ్ కాలేడని.. అతను కేవలం మేనేజర్‌గా ఉండగలడన్నారు.పాఠశాలలు, కళాశాలల్లో బోధించే వారు మాత్రమే కోచ్‌లని పేర్కొన్నారు. ఒక లెగ్ స్పిన్నర్, వికెట్ కీపర్ ఆ విభాగంలో ఇప్పటికే నిష్ణాతులైనప్పుడు మీరు వారికి ఎలా శిక్షణ ఇస్తారు? అలాంటి పరిస్థితిలో అత్యంత ముఖ్యమైంది వర్క్ మేనేజ్‌మెంట్. ఒక మేనేజర్ ఆటగాళ్లకు ఆత్మవిశ్వాసం ఇచ్చి ప్రోత్సహిస్తాడని.. ఇంకా బాగా రాణించగలరన్న భావనను కలిగిస్తాడని పేర్కొన్నారు. కెప్టెన్, మేనేజర్ పాత్రపై స్పందిస్తూ ఆటగాళ్లు మానసికంగా సౌకర్యవంతంగా ఉండేలా చేయడం చాలా ముఖ్యమని కపిల్ దేవ్ తెలిపారు. జట్టుకు, ముఖ్యంగా సరిగ్గా రాణించని ఆటగాళ్లకు సౌకర్యం, ఆత్మవిశ్వాసం ఇవ్వడమే కెప్టెన్, మేనేజర్ పని అని తెలిపారు. తన కెప్టెన్సీ అనుభవాలను గుర్తు చేసుకుంటూ.. శతకం సాధించిన ఆటగాడితో తాను విందుకు వెళ్లనని.. ఇబ్బందులుపడుతున్న వారితో సమయంతో గడపడానికి తాను ఇష్టపడేవాడినని, తద్వారా వారికి ఆత్మవిశ్వాసం లభిస్తుందన్నారు.సునీల్ గవాస్కర్ ఈ రోజుల్లో ఆడి ఉంటే.. టీ20 క్రికెట్‌లో అత్యుత్తమ బ్యాట్స్‌మెన్‌గా ఉండేవాడని కపిల్ పేర్కొన్నారు. పటిష్టమైన డిఫెన్స్ ఉన్న ఆటగాళ్లు దాడి చేయడం సులభం అని భావిస్తారని.. కానీ, డిఫెన్స్ చేయడమే అత్యంత కష్టమైన విషయమన్నారు. ఇదే కార్యక్రమంలో పాల్గొన్న వుమెన్స్ జట్టు మాజీ కెప్టెన్ మిథాలీ రాజ్ మాట్లాడుతూ సొంత గడ్డంపై టీమిండియా వుమెన్స్ జట్టు ప్రపంచకప్ సాధించడంపై హర్షం వ్యక్తం చేశారు. ట్రోఫీపై భారత్ అని రాసి ఉండటాన్ని చూడడం భావోద్వేగ క్షణమని.. గతంలో ఆస్ట్రేలియా, ఇంగ్లాండ్, న్యూజిలాండ్ పేర్లే కనిపించేవని.. సొంతగడ్డపై తొలిసారి కప్ గెలవడం గొప్ప విజయ మన్నారు. ప్రేక్షకుల కేరింతల ప్రతిధ్వనించినప్పుడే భారతదేశం నిజంగా ఛాంపియన్‌గా మారిందని తాను గ్రహించానని మిథాలీ చెప్పుకొచ్చారు.

# నైపుణ్యం లేకపోతే మటాష్




జాబ్ మార్కెట్‌ను కృత్రిమ మేధస్సు (ఏఐ) ఏ స్థాయిలో కలవరపెడుతున్నదో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. అయితే ఇప్పుడు కేంద్ర ప్రభుత్వ ఉన్నతాధికార వర్గాల నుంచి సైతం ఇదే హెచ్చరికలు వస్తుండటం మరింత భయాందోళనకు గురిచేస్తున్నది. దేశీయ వ్యాపార, పారిశ్రామిక సంఘం ఫిక్కీ ఏర్పాటు చేసిన ఏఐ ఇండియా సదస్సులో గురువారం కేంద్ర ఎలక్ట్రానిక్స్, ఐటీ మంత్రిత్వ శాఖ కార్యదర్శి ఎస్ కృష్ణన్ మాట్లాడుతూ.. ఏఐతో వైట్-కాలర్ ఉద్యోగాలకు అత్యంత ఎక్కువగా ముప్పు ఉన్నదని, నైపుణ్యం పెంచుకోవాలని, లేకపోతే అంతేసంగతి అంటూ హెచ్చరించారు. కోటి ఆశలతో మరికొద్ది రోజుల్లో కొత్త ఏడాదిలోకి అడుగు పెట్టబోతున్న సమయంలో ఈ వ్యాఖ్యలు ఉద్యోగులకు గుబులు పుట్టించేలాగే ఉన్నాయి మరి. టెక్నాలజీ సంబంధిత ఉద్యోగులు చాలా అప్రమత్తంగా ఉండాలని, ఆటోమేషన్ ప్రభావం వీరిపై ఎక్కువగా ఉంటుందని పేర్కొన్నారు.నిజానికి ఏఐని అందిపుచ్చుకోవడానికి కంపెనీలు ఎంతో ఉత్సుకతతో ఉన్నాయని, కానీ తమకు మాత్రం ఆందోళనగా ఉందని కృష్ణన్ చెప్పారు. ఆ మేరకు అంచనాలకు తగ్గట్టుగా ఉద్యోగుల్లో నైపుణ్యం, ప్రతిభను పెంపొందించడం ఎలా? అన్నదే తమ భయాలకు కారణమని తెలిపారు. ఇదిలావుంటే ఇప్పటికే టెక్ దిగ్గజ సంస్థలు పెద్ద ఎత్తున ఉద్యోగుల తొలగింపునకు దిగుతున్న విషయం తెలిసిందే. ముఖ్యంగా ఐటీ రంగంలో అధికంగా కనిపిస్తున్నాయి. దీంతో నూతన మెలకువలను, సాంకేతికతను ఒడిసి పట్టుకోవాలని మార్కెట్ నిపుణులూ సలహా ఇస్తున్నారిప్పుడు.వీరికి ఇబ్బందే ప్రొఫెషనల్, అడ్మినిస్ట్రేటివ్ లేదా మేనేజ్‌మెంట్ హోదాల్లో ఉన్నవారికి ఏఐ సెగ గట్టిగా తగలవచ్చన్న అంచనాలున్నాయి. అలాగే డాటా ఎంట్రీ, కస్టమర్ సర్వీస్, జూనియర్ ప్రోగ్రామింగ్ తదితర వైట్-కాలర్ ఉద్యోగులకూ ఏఐ రాక ఇబ్బందికరంగానే పరిణమిస్తున్నది. తక్కువ ఖర్చుతో ఎక్కువ పని, ఉత్పాదకతకు వీలుండటంతో దాదాపు అన్ని రంగాల్లోని కంపెనీలు ఏఐ టెక్నాలజీపట్ల అమితాసక్తిని ప్రదర్శిస్తున్నాయి. చాలా దేశాల్లో ఇప్పటికే ఈ మార్పు కనిపిస్తుండటం గమనార్హం.

# నేను సంపాదించుకున్న ఆస్తి అతడే



టాలీవుడ్ ఇండస్ట్రీలో కామెడీ కింగ్ బ్రహ్మానందం క్రేజ్ గురించి చెప్పక్కర్లేదు. దశాబ్దాలుగా సినీరంగంలో ఎన్నో సూపర్ హిట్ చిత్రాల్లో నటించి మెప్పించాడు. కానీ ఇన్ని సంవత్సరాల తన సినీప్రయాణంలో తాను సంపాదించుకున్న ఆస్తి దివంగత కమెడియన్ ఎమ్మెస్ నారాయణ అని గతంలో ఓ ఇంటర్వ్యూలో బయటపెట్టారు. ఆయన చివరి రోజుల్లో జరిగిన ఓ విషయం గురించి ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. తీవ్ర ఆసుపత్రిలో చికిత్స తీసుకుంటున్నప్పుడు ఆఖరి రోజున తన కుమార్తెను ఎమ్మెస్ నారాయణ పిలిచి పేపర్ మీద బ్రహ్మానందం అన్నయ్యను కలవాలని ఉందని.. ఆయనను పిలిపించు అని రాశారట. ఆ తర్వాత ఎమ్మెస్ నారాయణ కూతురు బ్రహ్మానందానికి ఫోన్ చేసి విషయం చెప్పారట.అప్పుడే ఏదో షూటింగ్ లో ఉన్న బ్రహ్మానందం పర్మిషన్ తీసుకుని మరీ ఆసుపత్రికి వచ్చారట. అప్పుడు ఆయన చేతిని పట్టుకుని ఎమ్మెస్ నారాయణ కాసేపు అలా ఉండిపోయారట. ఆ సమయంలో ఎమ్మెస్ కళ్ల నుంచి కన్నీరు అలా జారుతూ వచ్చిందట%ొ% ఆ సమయంలో అంత మంది కుటుంబ సభ్యులు ఉన్నా తనను పిలిచాడని%ొ% ఎంతో ప్రేమ, అభిమానం ఉండి ఉంటే అలా తనను అలాంటి సమయంలో పిలిచి ఉంటాడని చెబుతూ ఎమోషనల్ అయ్యారు బ్రహ్మానందం. ఎమ్మెస్ నారాయణ మాత్రమే తాను సంపాదించుకున్న ఆస్తి అన్నారు.ఎమ్మెస్ నారాయణ.. సినీరంగంలో బ్రహ్మానందం తర్వాత ఆ స్థాయిలో క్రేజ్ సొంతం చేసుకున్న కమెడియన్. ఆయన కామెడీ టైమింగ్, యాక్టింగ్ తో ప్రేక్షకులను కడుపుబ్బా నవ్వించారు. అలాగే తనతో గడిపిన క్షణాలను, సినిమా షూటింగ్ విషయాలను పంచుకున్నారు బ్రహ్మానందం.




## వరుసగా బడా హీరోల సినిమాల్లో ఛాన్స్‌లు

టాలీవుడ్‌లో యంగ్ బ్యూటీల హడావిడి మాములుగా లేదు. బ్యాక్ టు బ్యాక్ సినిమాలు చేస్తూ జోరు మీదున్నారు. సినిమాల రిజల్ట్‌తో సంబంధాలు లేకుండా వరుసగా ఛాన్స్‌లు అందుకుంటూ దూసుకుపోతున్నారు. ఈ అమ్మడు కూడా అంతే .. బాలీవుడ్ నుంచి టాలీవుడ్‌కు వచ్చింది ఈ చిన్నది. తెలుగులో వరుసగా ఆఫర్స్ అందుకుంది. సినిమాలు హిట్స్ అవ్వకపోవడంతో గ్లామర్ గేట్లు ఎత్తేసింది.తన అందాలతో ప్రేక్షకులను విపరీతంగా ఆకట్టుకుంటుంది. ఇండస్ట్రీలో ఎనిమిది సినిమాలు చేసింది కానీ ఒకే ఒక్క సినిమా హిట్ అయ్యింది. అయినా కూడా ఈ చిన్నదానికి క్రేజ్ తగ్గలేదు. ఇప్పుడు రెండు పాన్ ఇండియా సినిమాలు చేస్తుంది ఆమె.. ఇంతకూ ఆమె ఎవరో తెలుసా.?తన అందాలతో ప్రేక్షకులను విపరీతంగా ఆకట్టుకుంటుంది. ఇండస్ట్రీలో ఎనిమిది సినిమాలు చేసింది కానీ ఒకే ఒక్క సినిమా హిట్ అయ్యింది. అయినా కూడా ఈ చిన్నదానికి క్రేజ్ తగ్గలేదు. ఇప్పుడు రెండు పాన్ ఇండియా సినిమాలు చేస్తుంది ఆమె.. ఇంతకూ ఆమె ఎవరో తెలుసా.?అందంలో అప్సరస ఆమె.. నటనలోనూ ప్రేక్షకులను మెప్పించింది. బాలీవుడ్ నుంచి టాలీవుడ్ కు వచ్చింది. తక్కువ సమయంలోనే స్టార్‌గా మారింది. ఇంతకూ ఆమె ఎవరో తెలుసా.? ఆమె మరెవరో కాదు హాట్ బ్యూటీ నిధి అగర్వాల్. మున్నా మైఖేల్ సినిమాతో బాలీవుడ్‌లోకి అడుగుపెట్టింది. ఆ తర్వాత తెలుగులో సవ్యసాచి సినిమాతో టాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇచ్చింది.అందంలో అప్సరస ఆమె.. నటనలోనూ ప్రేక్షకులను మెప్పించింది. బాలీవుడ్ నుంచి టాలీవుడ్ కు వచ్చింది. తక్కువ సమయంలోనే స్టార్‌గా మారింది. ఇంతకూ ఆమె ఎవరో తెలుసా.? ఆమె మరెవరో కాదు హాట్ బ్యూటీ నిధి అగర్వాల్. మున్నా మైఖేల్ సినిమాతో బాలీవుడ్‌లోకి అడుగుపెట్టింది. ఆ తర్వాత తెలుగులో సవ్యసాచి సినిమాతో టాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇచ్చింది.ఆ తర్వాత బ్యాక్ టు బ్యాక్ సినిమాలు చేసింది. మిస్టర్ మజ్ను, ఆ తర్వాత ఇస్మార్ట్ శంకర్ సినిమాతో హిట్ అందుకుంది. కానీ ఈ సినిమాలో తన అందంతో ఆకట్టుకుంది. సవ్యసాచి, మిస్టర్ మజ్ను, ఇస్మార్ట్ శంకర్, హీరో సినిమాలు చేసింది. కానీ ఈ సినిమాల్లో ఒక ఒక్క సినిమా ఆ హిట్ అయ్యింది. మొత్తంగా ఈ చిన్నది 9 సినిమాలు చేసింది. వాటిలో ఒకే ఒక్క హిట్ అందుకుంది.ఆ తర్వాత బ్యాక్ టు బ్యాక్ సినిమాలు చేసింది. మిస్టర్ మజ్ను, ఆ తర్వాత ఇస్మార్ట్ శంకర్ సినిమాతో హిట్ అందుకుంది. కానీ ఈ సినిమాలో తన అందంతో ఆకట్టుకుంది. సవ్యసాచి, మిస్టర్ మజ్ను, ఇస్మార్ట్ శంకర్, హీరో సినిమాలు చేసింది. కానీ ఈ సినిమాల్లో ఒక ఒక్క సినిమా ఆ హిట్ అయ్యింది. మొత్తంగా ఈ చిన్నది 9 సినిమాలు చేసింది. వాటిలో ఒకే ఒక్క హిట్ అందుకుంది.ఇటీవలే పవన్ కళ్యాణ్ నటించిన హరిహరవీరమల్లు సినిమాలో నటించింది. భారీ అంచనాల మధ్య విడుదలైన ఈ సినిమా ఆశించిన స్థాయిలో విజయాన్ని అందుకోలేదు. నిధి అగర్వాల్ ఈ సినిమా హిట్ పై ఆశలు పెట్టుకుంది. కానీ నిరాశపరిచింది. ఇక ఇప్పుడు ప్రభాస్ హీరోగా నటిస్తున్న రాజా సాబ్ సినిమాలోనూ ఈ చిన్నది హీరోయిన్‌గా నటిస్తుంది. ప్రభాస్ సినిమా నిధి అగర్వాల్ కు హిట్ ఇస్తుందేమో చూడాలి.ఇటీవలే పవన్ కళ్యాణ్ నటించిన హరిహరవీరమల్లు సినిమాలో నటించింది. భారీ అంచనాల మధ్య విడుదలైన ఈ సినిమా ఆశించిన స్థాయిలో విజయాన్ని అందుకోలేదు. నిధి అగర్వాల్ ఈ సినిమా హిట్ పై ఆశలు పెట్టుకుంది. కానీ హరిహర వీరమల్లు సినిమా కూడా నిరాశపరిచింది. ఇక ఇప్పుడు ప్రభాస్ హీరోగా నటిస్తున్న రాజా సాబ్ సినిమాలోనూ ఈ చిన్నది హీరోయిన్‌గా నటిస్తుంది. ప్రభాస్ సినిమా నిధి అగర్వాల్ కు హిట్ ఇస్తుందేమో చూడాలి.

# రాజా సాబ్ రాక ఒకరోజు ముందే

టాలీవుడ్ రెబల్ స్టార్ ప్రభాస్ హీరోగా, టాలెంటెడ్ డైరెక్టర్ మారుతి దర్శకత్వంలో రూపుదిద్దుకుంటున్న మోస్ట్ అవేటెడ్ హారర్ థ్రిల్లర్ 'ది రాజాసాబ్'. సంక్రాంతి బరిలో నిలుస్తున్న ఈ సినిమా గురించి చిత్ర నిర్మాత టీజీ విశ్వప్రసాద్ తాజాగా ఒక అదిరిపోయే అప్‌డేట్ ఇచ్చారు. సినిమా విడుదల కంటే ఒకరోజు ముందే 'రాజా సాబ్' సందడి మొదలుకానుందని ఆయన క్లారిటీనిచ్చాడు. వాస్తవానికి ఈ సినిమా ప్రపంచవ్యాప్తంగా జనవరి 9న గ్రాండ్‌గా విడుదల కానుంది. అయితే అభిమానుల కోరిక మేరకు జనవరి 8వ తేదీనే తెలుగు రాష్ట్రాలతో పాటు ఇతర ప్రధాన నగరాల్లో స్పెషల్ ప్రీమియర్స్ ప్రదర్శించబోతున్నట్లు నిర్మాత ప్రకటించారు. దీంతో డార్లింగ్ ప్రభాస్ వింటేజ్ లుక్‌ను వీక్షించేందుకు ఫ్యాన్స్ ఒకరోజు ముందే థియేటర్ల వద్ద సందడి చేయనున్నారు. ఇక సినిమా ప్రచారాన్ని నెక్ట్స్ లెవల్‌కు తీసుకెళ్లేందుకు చిత్ర యూనిట్ భారీ ప్లాన్ చేస్తోంది. త్వరలోనే హైదరాబాద్‌లోని ఒక ఓపెన్ గ్రౌండ్‌లో అత్యంత వైభవంగా 'ది రాజాసాబ్' ప్రీ–రిలీజ్ ఈవెంట్ నిర్వహించనున్నారు. ఈ వేడుకకు సంబంధించిన తేదీని, వేదిక వివరాలను మరికొద్ది రోజుల్లోనే అధికారికంగా ప్రకటించనున్నారు.మరోవైపు ఇప్పటికే ప్రమోషన్లలో భాగంగా చిత్ర యూనిట్ బుధవారం విడుదల చేసిన 'సహనా.. సహనా..' పాట సోషల్ మీడియాలో సెన్సేషన్ క్రియేట్ చేస్తోంది. తమన్ అందించిన స్వరాలు, ప్రభాస్ స్టైలిష్ లుక్స్ అభిమానులను కట్టిపడేస్తున్నాయి. ఈ పాట విడుదలతో సినిమాపై అంచనాలు ఒక్కసారిగా రెట్టింపయ్యాయి.



# ప్రతి డైరెక్టర్ అలాగే కోరుకున్నారు అందుకే అవకాశాలు కోల్పోయాను



భారతీయ సినిమా ప్రపంచంలో కథానాయికగా తనకంటూ ఓ గుర్తింపు తెచ్చుకుంది తాప్సీ పన్ను. తెలుగు, హిందీ భాషలలో అనేక హిట్ చిత్రాల్లో నటించి మెప్పించింది. ఝుమ్మంది నాదం సినిమాతో తెలుగు తెరకు పరిచయమైన తాప్సీ.. ఆ తర్వాత వరుస అవకాశాలు అందుకుంటూ ఓ స్థానం సంపాదించుకుంది. చాలా కాలం పాటు తెలుగులో వరుస సినిమాల్లో నటించిన తాప్సీ.. ఇప్పుడు బాలీవుడ్ షిఫ్ట్ అయ్యింది. అక్కడే వరుస హిట్స్ అందుకుంటూ బిజీగా ఉండిపోయింది. కానీ పెళ్లి తర్వాత ఈ అమ్మడు సినిమాలు తగ్గించింది. ఇదెలా ఉంటే.. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న తాప్సీ.. తనకు ఉన్న రింగుల జుట్టు కారణంగా అనేక ఆఫర్స్ కోల్పోయానని.. ఎన్నో ఇబ్బందులు ఎదుర్కున్నానని తెలిపింది. సినిమాల్లో గ్లామర్ అంటే కేవలం జుట్టు నిటారుగా ఉండడమే అనే మూస ధోరణి తనను చాలా బాధించిందని తెలిపింది.కెరీర్ తొలినాళ్లలో ప్రతి దర్శకుడు తన జుట్టు స్ట్రెయిట్ చేయించుకోమని అడిగేవారని తెలిపింది. చాలాకాలం వరకు దర్శకులు గ్లామర్, స్టైలీష్ లుక్ అంటే కేవలం స్ట్రెయిట్ హెయిర్ మాత్రమే అనే ఆలోచనలో ఉన్నారని.. రింగుల జుట్టు అంటే కేవలం రెబల్ రూల్స్ అని భావించారని.. అందుకే రింగుల జుట్టు ఉన్న అమ్మాయి పాజిటివ్ పాత్రలకు పనికిరాదని భావించేవారని తెలిపింది. కెరీర్ మొదట్లో తన హెయిర్ స్ట్రెయిట్ చేయించుకోవడానికి అంగీకరించానని.. కానీ తర్వాత సినిమాలే కాకుండా బ్రాండ్ యాడ్స్ సంస్థలు సైతం తన జుట్టు స్ట్రెయిట్ చేయించుకోవాలని చెప్పడం నచ్చలేదని అన్నారు.తనకు యాడ్ చేయడానికి చాలా పెద్ద బ్రాండ్స్ ఆసక్తి చూపించాయని.. కానీ రింగుల జుట్టు కాకుండా స్ట్రెయిట్ హెయిర్ కావాలంటే తాను రిజెక్ట్ చేసినట్లు తెలిపింది. అందమైన జుట్టు అంటే రింగుల జుట్టు కాదనే వారి ఆలోచన తనను తీవ్రంగా నిరాశ పరిచాయని తెలిపింది. చిన్నప్పుడు సైతం తాను తన జుట్టును అసహ్యించుకున్నాని.. కానీ ఆ తర్వాత తన జుట్టుపై కెరీ తీసుకున్నట్లు తెలిపింది. తాప్సీ చివరగా హిందీలో అక్షయ్ కుమార్ జోడిగా ఖేల్ ఖేల్ మే చిత్రంలో కనిపించింది.

# బాక్సింగ్‌లో తోపు అందంలో అప్సరస ఈ హీరోయిన్ ఎవరో గుర్తుపట్టారా



సినీ సెలబ్రెటీలు కేవలం నటనలోనే కాదు.. తమ ప్రతిభను ఇతర రంగాల్లోనూ కనబరుస్తూ ఉంటారు.. కొంతమంది స్పోర్ట్స్ లో మరికొంతమంది పెయింటింగ్, ఇంకొంతమంది రేసింగ్ ఇలా రాణిస్తూ దూసుకుపోతున్నారు. ముఖ్యంగా హీరోయిన్స్.. మనదగ్గర ఉన్న హీరోయిన్స్ లో చాలా మంది మల్టీ టాలెంటడ్ ముద్దుగుమ్మలు ఉన్నారు వారిలో పై ఫొటోలో కనిపిస్తున్న నటి ఒకరు.తన అందంతో అభినయంతో ప్రేక్షకులను మెప్పించే ఈ చిన్నది. మరో రంగంలోనూ తన ప్రతిభను చాటుకుంటుంది. ఈ ముద్దుగుమ్మ మార్షల్ ఆర్ట్స్ లో తోపు ఆమె.. అలాగే బాక్సింగ్ లోనూ నైపుణ్యంలో టాప్. ఇంతకూ ఆమె ఎవరో తెలుసా.? చేసింది తక్కువ సినిమాలే కానీ మంచి క్రేజ్ సొంతం చేసుకుంది. ఇంతకూ ఆమె ఎవరో తెలుసా.?తన అందంతో అభినయంతో ప్రేక్షకులను మెప్పించే ఈ చిన్నది. మరో రంగంలోనూ తన ప్రతిభను చాటుకుంటుంది. ఈ ముద్దుగుమ్మ మార్షల్ ఆర్ట్స్ లో తోపు ఆమె.. అలాగే బాక్సింగ్ లోనూ నైపుణ్యంలో టాప్. ఇంతకూ ఆమె ఎవరో తెలుసా.? చేసింది తక్కువ సినిమాలే కానీ మంచి క్రేజ్ సొంతం చేసుకుంది. ఇంతకూ ఆమె ఎవరో తెలుసా.?ఆమె ఎవరో కాదు.. అందాల భామ రితిక సింగ్.. విక్టరీ వెంకటేష్ హీరోగా నటించిన గురు సినిమాతో తెలుగు ప్రేక్షకులను పలకరించింది వయ్యారి భామ రితిక సింగ్. ఈ సినిమాలో తన నటనతో ప్రేక్షకులను కట్టిపడేసింది. తొలి సినిమానే అయినా.. ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంది రితిక.ఆమె ఎవరో కాదు.. అందాల భామ రితిక సింగ్.. విక్టరీ వెంకటేష్ హీరోగా నటించిన గురు సినిమాతో తెలుగు ప్రేక్షకులను పలకరించింది వయ్యారి భామ రితిక సింగ్. ఈ సినిమాలో తన నటనతో ప్రేక్షకులను కట్టిపడేసింది. తొలి సినిమానే అయినా.. ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంది రితిక.ఇక అందాల భామ రితికా సింగ్ 16 డిసెంబర్ 1994న ముంబైలో జన్మించింది.. రితిక నటి మాత్రమే కాదు ఆమె గొప్ప మార్షల్ ఆర్టిస్ట్ కూడా.. చిన్నప్పటి నుంచి ఈ ముద్దుగుమ్మకు క్రీడలంటే మక్కువ ఎక్కువ. అంతే కాదు ఆమె బాక్సర్ కూడా..ఇక అందాల భామ రితికా సింగ్ 16 డిసెంబర్ 1994న ముంబైలో జన్మించింది.. రితిక నటి మాత్రమే కాదు ఆమె గొప్ప మార్షల్ ఆర్టిస్ట్ కూడా.. చిన్నప్పటి నుంచి ఈ ముద్దుగుమ్మకు క్రీడలంటే మక్కువ ఎక్కువ. అంతే కాదు ఆమె బాక్సర్ కూడా.ఈ ముద్దుగుమ్మ 2009లో ఆసియా ఇండోర్ గేమ్స్‌లో భారతదేశానికి ప్రాతినిధ్యం వహించింది. అలాగే సూపర్ ఫైట్ లీగ్‌ను గెలి చింది. దీని తరువాత, ఆమె సుధా కొంగర దర్శకత్వం వహించిన "ఇరుతి చూద్" చిత్రంలో ప్రధాన పాత్రలో నటించడంతో నటిగా అరంగేట్రం చేసింది. అదే సినిమా గురు టైటిల్ తో తెలుగులో రీమేక్ అయ్యింది. ఆతర్వాత వరుసగా సినిమాలు చేసింది.ఈ ముద్దుగుమ్మ 2009లో ఆసియా ఇండోర్ గేమ్స్‌లో భారతదేశానికి ప్రాతినిధ్యం వహించింది. అలాగే సూపర్ ఫైట్ లీగ్‌ను గెలిచింది. దీని తరువాత, ఆమె సుధా కొంగర దర్శకత్వం వహించిన "ఇరుతి చూద్" చిత్రంలో ప్రధాన పాత్రలో నటించడంతో నటిగా అరంగేట్రం చేసింది. అదే సినిమా గురు టైటిల్ తో తెలుగులో రీమేక్ అయ్యింది. ఆతర్వాత వరుసగా సినిమాలు చేసింది.

# పేరు ముందు ట్యాగ్ వద్దనుకున్నా



అంతర్జాతీయ ప్రమాణాలతో 'డెకాయిట్' చిత్రాన్ని తీశామన్నారు హీరో అడివి శేష్. షానియల్ డియో దర్శకత్వంలో తెలుగు, హిందీ భాషల్లో రూపొందిన ఈ లవ్, యాక్షన్ డ్రామా టీజర్‌ను గురువారం హైదరాబాద్‌లో విడుదల చేశారు. ప్రేమ, దోపిడీ ప్రధానాంశాలుగా సాగే ఈ కథలో అడివి శేష్ మాస్ అండ్ రగ్గ్‌డ్ పాత్రలో కనిపించారు. ఆయన క్యారెక్టర్ మల్టీషేడ్స్‌తో ఆకట్టుకుంది. యాక్షన్ సన్నివేశాలు రోమాంచితంగా సాగాయి. అన్నపూర్ణ స్టూడియోస్ సమర్పణలో సుప్రియ యార్లగడ్డ నిర్మించిన ఈ సినిమాకు సునీల్ నారంగ్ సహనిర్మాత. ఈ సందర్భంగా అడివి శేష్ మాట్లాడుతూ 'దర్శకుడు షానియల్ డియో నా బెస్ట్ ఫ్రెండ్. ఇద్దరం యూఎస్‌లో కలిసి పెరిగాం.ఒకరి సంస్కృతిని ఒకరం అర్థం చేసుకొని మంచి హైబ్రిడ్ సినిమా చేశాం. తను సాంకేతికంగా హాలీవుడ్ స్టైల్లో తీశాడు. నాగార్జున 'హలో బ్రదర్' సినిమాలోని 'కన్నెపెట్టరో కన్ను కొట్టరో..' పాటను బీజీఎం కోసం ఉపయోగించాం' అన్నారు. ఇప్పటికీ చాలా సినిమాల్లో నటించినా పేరు ముందు ట్యాగ్ ఎందుకు పెట్టుకోలేదని ఓ విలేకరి అడిగిన ప్రశ్నకు అడివి శేష్ బదులిస్తూ 'చిన్నప్పుడే అమ్మానాన్న నాకు 'అడివి శేష్' అనే ట్యాగ్ ఇచ్చారు. అందుకే మరో ట్యాగ్ వద్దనుకున్నా. ఏదో ఒక ట్యాగ్ పెట్టుకోవడం నాకు నచ్చదు. మంచి సినిమాలతో నటుడిగా గుర్తుండిపోవాలన్నదే నా అభిమతం' అని చెప్పారు.

Editor, printer, published Owned by CHINTHALA RAMAKRISHNA Gummadidala (M&V) SANGAREDDY DIST TELANGANA State 502313 ph 8499902850/RNI NO:TELTEL/2022/81794